# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ప్రపంచ చెస్ ఛాంపియన్ గా అవతరించిన తెలుగోడు..!

2


ఏలూరు | సంపుటి:01 | సంచిక:03 | శుక్రవారం | డిసెంబర్ 13, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Eluru,Kadapa,Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana




## 'వన్ నేషన్ - వన్ ఎలెక్షన్'కు కేంద్ర కేబినెట్ ఆమోదం

-మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం

-జమిలికి ఆమోదముద్ర వేసిన కేబినెట్

-ఈ పార్లమెంటు సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టే అవకాశం

న్యూఢిల్లీ:వన్ నేషన్- వన్ ఎలక్షన్‌పై కీలక ముందడుగు పడింది. అన్ని రాష్ట్రాల అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలతో పాటు స్థానిక సంస్థలకూ ఒకేసారి ఎన్నికలను నిర్వహించడానికి ఉద్దేశించిన ఈ ఎన్నికల ముసాయిదా బిల్లుకు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలపై కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

కోవింద్ ఛైర్మన్‌గా వ్యవహరించిన ఈ కమిటీలో మద్రాస్ హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ సంజీబ్ బెనర్జీ, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ మనన్ కుమార్ మిశ్రా, రాజ్యసభ మాజీ సభ్యుడు గులాంనబీ ఆజాద్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాష్ సీ కశ్యప్, మాజీ సీవీసీ సంజయ్ కొఠారి, సీనియర్ అడ్వొకేట్ హరీష్ సాల్వే సభ్యులుగా ఉన్నారు.

మిగతా 2లో



## రాజమండ్రి నుండి ఢిల్లీకి విమాన సర్వీస్

ప్రారంభించిన కేంద్ర విమానయన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు

-హాజరైన రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు జ్యోతి ప్రజ్వలన చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

2వ పేజీలో

## ప్రభుత్వ స్కూళ్లలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కు, ఎకడమిక్ ఫలితాలకు పొంతన ఉండటం లేదు



జీరో డ్రాపవుట్స్, ఎన్ రోల్ మెంట్ పై దృష్టి సారించాలి

మధ్యాహ్న భోజనం, హాస్టల్ మెస్ నాణ్యతకు చర్యలు తీసుకోవాలని స్పష్టీకరణ

అమరావతిలో జిల్లా కలెక్టర్ల సమావేశంలో మంత్రి నారా లోకేశ్

2వ పేజీలో

## సరస్వతి పవర్ అసైన్డ్ భూములను వెనక్కి తీసుకుంటూ ప్రభుత్వం ఉత్తర్వులు!

-మాచవరం మండలంలోని 17.69 ఎకరాల భూములను వెనక్కి తీసుకుంటున్నట్లు ఉత్తర్వులు

-డిప్యూటీ సీఎం ఆదేశాలతో మాచవరానికి చెందిన సరస్వతి పవర్ అసైన్డ్ భూముల పరిశీలన

-రెవన్యూ అధికారుల నివేదిక అనంతరం కూటమి ప్రభుత్వం తాజా నిర్ణయం

2వ పేజీలో

## వైసీపీకి అవంతి శ్రీనివాస్ రాజీనామా



-జగన్ కు రాజీనామా లేఖను పంపిన అవంతి శ్రీనివాస్

-ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని జగన్ కు హితవు

-వైసీపీలో కార్యకర్తలు నలిగిపోయారని ఆవేదన

2వ పేజీలో

# పారిశ్రామికవేత్తలకు మనో ధైర్యం కల్పించండి..

## కొత్త పరిశ్రమల స్థాపనకు కృషి చేయండి




-ఉద్యోగాల కల్పన చాలా ప్రధానమైన అంశం

-వచ్చే సమావేశానికి ఒక్కో జిల్లాలో ఎన్ని ఉద్యోగాలు కల్పించామనే వివరాలతో రావాలి

-నియోజకవర్గానికి ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు ప్రక్రియ వేగవంతం చేయాలి

-రైతులను భాగస్వాములను చేయండి

-అంతిమ లబ్దిదారులుగా వారుండేలా ప్రోత్సహించాలి

-పరిశ్రమలకు అనుమతులిచ్చే విషయంలో అసలత్వం తగదు

-గతంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటే పారిశ్రామికవేత్తలు భయపడ్డారు

-ఇప్పుడు ఆ పరిస్థితి పోగొట్టి మళ్లీ అనుకూల వాతావరణం కల్పించాలి

-రెండో రోజు కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం

"రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. అమరావతి సచివాలయంలో జరుగుతున్న కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పరిశ్రమల శాఖపై ఆ శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఎంతమంది యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించారన్నది ముఖ్యమని సీఎం వ్యాఖ్యానించారు. అమరావతి తరహాలోనే పరిశ్రమలకు భూములిచ్చే అంశంలో స్థానిక రైతులను కూడా భాగస్వాములను చేయాలని చంద్రబాబు ఆదేశించారు."

## తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు పెన్షన్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- పెన్షన్ల పంపిణీ, లబ్ధిదారులపై అమరావతిలో జరుగుతున్న కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు ఇస్తున్నారు. పెన్షన్ల లబ్ధిదారుల్లో అనర్హుల ఏరివేత, ఇతర మార్పులు సూచించిన చంద్రబాబు, అనంతరం తల్లితండ్రులు లేని చిన్నారులకు సైతం పెన్షన్లు ఇవ్వాలని కలెక్టర్లకు కీలక ఆదేశాలు ఇచ్చారు. ఇప్పటివరకూ రాష్ట్రంలో వీరికి పెన్షన్లు లభించడం లేదు.తల్లిదండ్రులు చనిపోయిన చిన్నారులకు పింఛను ఇవ్వాలని సీఎం చంద్రబాబు కలెక్టర్లను ఆదేశించారు. కలెక్టర్ ల సమావేశంలో ఈమేరకు ఆయన సూచించారు. ఇక రాష్ట్రంలో 3 నెలల్లో అన్నార్హులను గుర్తించి పింఛను కల్పించాలని స్పష్టం చేశారు. ఆ తరువాత కూడా ప్రతి ఏడాది అన్నార్హుల జాబితాను అప్‌డేట్ చేయాలని సూచించారు. కాగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6 లక్షల మంది అన్నార్హులకు పింఛను పంపిణీ చేస్తున్నట్లు మంత్రి నారా లోకేష్ సీఎం చంద్రబాబుకు తెలిపారు.రాష్ట్రంలో కరోనాలో తల్లితండ్రులు కోల్పోయిన చిన్నారులకు గతంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వివిధ ప్రభుత్వాలు పలు రకాలుగా సాయం చేసాయి. వారిని ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు విద్యాభ్యాసం విషయంలోనూ సాయం చేసాయి. అయితే ఇంకా చాలా మందికి ఈ సాయం అందలేదు. దీంతో ఏపీ సీఎం చంద్రబాబు కలెక్టర్లను వారికి కూడా పెన్షన్ ఇవ్వాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. దీనిపై త్వరలో విధివిధానాలు రూపొందించబోతున్నారు.

2

## రాష్ట్రమే ఫస్ట్... ప్రజలే ఫైనల్

అనే నినాదం కూటమి ప్రభుత్వ విధానం

-ఆరు నెలల పాలనలో అనేక అడుగులు..

-తమ పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వానికి పట్టం

-గాడితప్పిన వ్యవస్థల్ని ఈ ఆరు నెలల్లో గాడినపెట్టాం

-అభద్రతలో గడిపిన ఐదేళ్లూ ఓపీడకల

-ప్రజల ఆశలు, ఆకాంక్షలు తీర్చేందుకు కృషి

-'ఎక్స్' వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

## ప్రపంచ చెస్ ఛాంపియన్ గా అవతరించిన తెలుగోడు..!

న్యూఢిల్లీ:2024 ప్రపంచ చెస్ ఛాంపియన్ అవతరించాడు తూర్పు గోదావరి జిల్లా కి చెందిన తెలుగు బిడ్డ డి గుకేష్. చైనాకు చెందిన డింగ్ లిరెన్‌ను ఓడించిన గుకేష్ దొమ్మరాజు.. అత్యంత పిన్న వయస్కుడైన ప్రపంచ ఛాంపియన్‌గా ఘనత అందుకున్నాడు. 14వ రౌండ్‌లో ప్రస్తుత ఛాంపియన్ డింగ్‌ను ఓడించి టైటిల్ సొంతం చేసుకున్న గుకేష్.. 2012లో విశ్వనాథన్ ఆనంద్ తర్వాత మొదటి భారతీయ ప్రపంచ చెస్ ఛాంపియన్ గా నిలిచాడు.క్యాండిడేట్స్ 2024 టోర్నమెంట్, చెస్ ఒలింపియాడ్ స్వర్ణాన్ని కూడా గెలుచుకున్న గుకేష్..
చిన్న వయసులో గ్రాండ్ మాస్టర్ అయ్యాడు. 2750 రేటింగ్‌ను చేరుకున్న అతి కొద్దిమంది వ్యక్తులలో ఒకడిగా నిలిచిన గుకేశ్.. ప్రపంచ చెస్ ఛాంపియన్ టైటిల్ కోసం పోటీ పడిన అతి పిన్న వయస్కుడిగా కూడా రికార్డ్ నెలకొల్పాడు. 7 ఏళ్ల వయసు నుంచే చెస్ ఆడుతున్న గుకేష్.. గత 36 ఏళ్లలో ఈ ఘనత సాధించిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించాడు.

# 'వన్ నేషన్ - వన్ ఎలెక్షన్'కు కేంద్ర కేబినెట్ ఆమోదం

మొదటిపేజీ తరువాయి

ఈ కమిటీ ఇదివరకే తన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేసింది కూడా. దీనిపై తాజాగా కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇదే ముసాయిదా బిల్లును ప్రస్తుత పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో సభలో ప్రవేశ పెట్టబోతోంది. కేంద్ర కేబినెట్ ఆమోదం పొందిన నేపథ్యంలో దీన్ని సభలో టేబుల్ చేయడానికి లైన్ క్లియర్ అయింది. ఈ బిల్లును పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రవేశపెట్టిన అనంతరం జాయింట్ పార్లమెంట్ కమిటీకి పంపించే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. దీనిపై ప్రత్యేకంగా అధికార, ప్రతిపక్ష సభ్యులతో కూడిన ఓ జేపీసీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. జమిలి ఎన్నికల బిల్లులో ఏవైనా సవరణలు ఉంటే ఈ కమిటీ ఇచ్చే సూచనలు, సలహాలకు అనుగుణంగా మార్పులు చేర్పులు చేస్తుంది. వన్ నేషన్ వన్ ఎలక్షన్ అమలులోకి 2027 ఫిబ్రవరిలో దేశవ్యాప్తంగా ఒకేసారి అన్ని రాష్ట్రాల అసెంబ్లీలు, లోక్‌సభకు ఎన్నికలు జరగడం ఖాయంగా కనిపిస్తోంది. అదే సమయంలో పంచాయతీ మొదలుకుని, మున్సిపల్ కార్పొరేషన్ వరకు గల అన్ని స్థానిక సంస్థలకూ ఎన్నికలను నిర్వహించే అవకాశాలు లేకపోలేదు.నిజానికి- ఇప్పుడు ఎన్నికైన లోక్‌సభ కాలపరిమితి 2029 వరకు కొనసాగాల్సి ఉంది. ఈ లోక్‌సభ పూర్తికాలం పాటు కొనసాగబోదంటూ కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఇదివరకే ప్రకటించిన విషయం తెలిసిందే. 2029 లోపే వన్ నేషన్ వన్ ఎలక్షన్‌ను అమలు చేసి తీరుతామంటూ ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో 2027 ఫిబ్రవరిలో దేశవ్యాప్తంగా ఎన్నికలు జరగడం దాదాపుగా ఖాయమైనట్టే.

# పారిశ్రామికవేత్తలకు మనో ధైర్యం కల్పించండి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
ప్రతి జిల్లాలో ఎన్ని ఉద్యోగాలు కల్పించామనేది ప్రాతిపదికగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. కలెక్టర్ల సదస్సులో భాగంగా రెండో రోజు పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ ఆ శాఖ ప్రగతిపై ప్రజెంటేషన్ ఇచ్చారు. దీనిపై సీఎం మాట్లాడుతూ.. 20 లక్షల ఉద్యోగాల కల్పన ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి జిల్లాలోనూ ఎన్ని పెట్టుబడులు వస్తున్నాయి? వచ్చిన పెట్టుబడుల ద్వారా ఎన్ని ఉద్యోగాలు కల్పించామనే అంశాలపై దృష్టిపెట్టాలన్నారు. ప్రతి జిల్లా కలెక్టరు రాబోయే కలెక్టర్ల సదస్సుకు దీనిపైన స్పష్టమైన వివరాలతో రావాలని సూచించారు. పెట్టుబడులకు సంబంధించి జిల్లాలో నిర్వహించాల్సిన సమావేశాల పట్ల కలెక్టర్లు శ్రద్ధకబరచకపోవడంపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. చిత్తూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాలు అసలు ఒక్క సమావేశం నిర్వహించకపోవడం సరికాదన్నారు. స్పీడ్ ఆఫ్ బిజినెస్ పనులు వేగవంతంగా చేయాలన్నారు.జిల్లాల్లో పరిశ్ర మలు నెలకొల్పడంలో, భూసేకరణలో రైతులను భాగస్వాములను చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతులందరరూ కలిసి తమ భూములను ఒక ఇండస్ట్రియల్ పార్కుగా వారే అభివృద్ధి చేసుకుంటామని ముందుకొస్తే వారికి ప్రోత్సాహమివ్వాలని, రైతుల నుంచి పరిశ్రమల కొరకు భూములు సేకరించాల్సి వచ్చినప్పుడు వారిని భాగస్వాములను చేసి అంతిమంగా భూములిచ్చిన రైతులు ఎక్కువ లబ్ది పొందేలా కలెక్టర్లు వ్యవహరించాలన్నారు. దీనికి అమరావతి రాజధానికి చేపట్టిన భూ సేకరణను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేయడంలో అదికారులు, జిల్లా కలెక్టర్లు ఎంతమాత్రం జాప్యం ప్రదర్శించకూడదన్నారు. జాప్యం జరిగితే ఒక్కోసారి మనవద్ద పెట్టుబడి పెట్టడానికి వచ్చిన పరిశ్రమలు వెళ్లిపోయే ప్రమాదముంటుంది. కొన్ని పెద్ద, పెద్ద పరిశ్రమల స్థాపన ప్రతిపాదనలకు అనుమతులు ఆరు నెలలు, సంవత్సరం ఆలస్యమైతే కొన్నిసార్లు ఆ ప్రాజెక్టే సాధ్యం కాకుండా పోయే ప్రమాదముంటుందన్నారు.గతంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటే పారిశ్రామివేత్తలు బయపడే పరిస్థితులు నెలకొన్న విషయాన్ని సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు. పరిశ్రమ పెట్టడానికి వచ్చిన వారిని గత ప్రభుత్వంలో బెదిరించారు. వారిని ఇబ్బందుల పాలు చేశారు. కొంతమంది పరిశ్రమలు పెట్టినవారు భయపడి పొరుగు రాష్ట్రాలకు పారిపోయారు. వారు పోతూ పోతూ మేం ఇక జన్మలో ఏపీలో పెట్టుబడులు పెట్టమని ఆవేదన వ్యక్తం చేస్తూ వెళ్లిన రోజులున్నాయని సీఎం చెప్పారు. ఇప్పుడిప్పుడే పరిస్థితిని గాడిలో పెడుతున్నాం. పెట్టుబడులు పెట్టడానికి ఏపీలో అనుకూల వాతావరణం కల్పిస్తున్నాం. అలాంటి అను కూల వాతావరణాన్ని పునర్నిమించేందుకు జిల్లా కలెక్టర్లు కీలక పాత్ర పోషించాలన్నారు.

**భూ సేకరణలో కలెక్టర్లదే కీలక పాత్ర: యువరాజ్**

జిల్లాల్లో పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన భూ సేకరణకు సంబంధించి జిల్లా కలెక్టర్లదే కీలక పాత్ర అని పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యమని దీనికి అనుగుణంగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని కోరారు. ప్రతి కుటుంబానికో పారిశ్రామికవేత్త అనే నినాదంతో ప్రభుత్వం ముందుకెళుతోందని, దీనిని సాధించడంలో భాగంగా రాష్ట్రంలో ఎంఎస్ఎంఈలపై సర్వే చేస్తున్నామని, అది జిల్లాల్లో సవ్యంగా జరిగేలా చూడాలని కోరారు. రాష్ట్రంలో 1.40 కోట్ల కుటుంబాలున్నాయని, అలాగే 34 లక్షల ఎంఎస్ఎంఈలు ఉన్నాయన్నారు. దీనిపైన క్షేత్రస్థాయిలో సర్వే సరిగ్గా జరిగేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని కోరారు.

**ఐటీ పార్కుల కొరకు భూములు గుర్తించండి**

రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఐటీ పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, దీనికి సంబంధించి భూములు గుర్తించడానికి కలెక్టర్లు పనిచేయాలన్నారు. విశాఖపట్నంలోని మధురవాడ, కాపులుప్పాడలో 200 ఎకరాల్లో ఐటీ పార్కు ఏర్పాటు చేయనున్నామని, దీనికి సంబంధించిన స్థలాన్ని గుర్తించాలన్నారు. అలాగే మంగళగిరిలో ఐటీ పార్కు ఏర్పాటుకు కావాల్సిన 200 ఎకరాల స్థలం గుర్తించాలన్నారు. కడపలోని కొప్పర్తిలో ఎలక్ట్రానిక్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నామన్నారు. అలాగే తిరుపతిలో కూడా ఎలక్ట్రానిక్ తయారీ క్లస్టర్ కొరకు 500 ఎకరాల స్థలం గుర్తించే అంశంపైనా ఆ జిల్లా కలెక్టరు ప్రయత్నించాలని కోరారు. అలాగే తిరుపతి నగర పరిధిలో ఐటీ పార్కు ఏర్పాటుకు 50 ఎకరాల స్థలం కావాలన్నారు. తిరుపతిలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (National Institute of Electronics and Information Technology –NIELIT) ఏర్పాటుకు అవసరమైన 15 ఎకరాల స్థలాన్ని కూడా వెంటనే గుర్తించాలని కోరారు.



## రాజమండ్రి నుండి ఢిల్లీకి విమాన సర్వీస్
### ప్రారంభించిన కేంద్ర విమానయన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు

ప్రజాభూమి జగ్గంపేట



కేంద్ర సర్కార్. రాజమండ్రి నుంచి న్యూఢిల్లీకి... విమాన సర్వీసులు ప్రారంభించింది. గురువారం ఉదయం 9:30 కు ప్రారంభించిన కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు మధురపూడి విమానాశ్రయం నుండి విమాన సర్వీసులు ప్రారంభించారు. ముందుగా శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ జ్యోతి ప్రజ్వలన చేశారు.రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వచ్చారు. రన్ వే పై ల్యాండ్ అయిన ఇండిగో ఎయిర్ బస్ కు వాటర్ కెనాల్ స్ తో స్వాగతం పలికిన ఎయిర్ పోర్ట్ సిబ్బంది. రాజమండ్రి – ఢిల్లీ ఫ్లైట్ ప్రారంభోత్సవంలో మంత్రి కందుల దుర్గేష్, వాసంశెట్టి శుభాష్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు, బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, పాల్గొన్నారు. ఇక ఈ ఫ్లైట్ ఉదయం 6.30 గంటలకు ఢిల్లీ నుంచి రాజమండ్రి కి.. 9.30 రాజమండ్రి నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్ళింది. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి ఎయిర్ పోర్ట్ నుంచి న్యూఢిల్లీ కి నేరుగా విమాన సర్వీస్ ప్రారంభం కావడం జరిగింది. ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయి. న్యూఢిల్లీ నుంచి రాజమండ్రి మధురపూడి విమానాశ్రయానికి చేరుకున్న మొదటి ఇండిగో డైరెక్ట్ ఫ్లైట్ అందుబాటులోకి వచ్చింది.ఈ తరుణంలోనే... తొలి విమాన సర్వీసులో ఢిల్లీ నుంచి బయలుదేరిన ఇండిగో విమానం మధురపూడి విమానాశ్రయంలో ల్యాండ్ అయింది. పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఈ డైరెక్ట్ ఫ్లైట్‌లో రాజమండ్రి చేరుకున్నారు. విమానాశ్రయ సిబ్బంది వాటర్ కేనన్స్‌తో విమానానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ దేశంలోని ప్రధాన నగరాలతో రాజమహేంద్రవరం అనుసంధానమైనట్టు చెప్పారు. ఇకపై మరిన్ని విమానాలు ఇక్కడి నుంచి రాకపోకలు సాగిస్తాయని చెప్పారు. భవిష్యత్తులో ఇక్కడి నుంచి తిరుపతి, షిర్డీ, అయోధ్య తదితర ప్రాంతాలకు విమాన సర్వీసులు అందుబాటులోకి తెస్తామని పురందేశ్వరి తెలిపారు. కాగా, ఢిల్లీ నుంచి ప్రతి రోజు రాజమండ్రికి నాన్‌స్టాప్ విమాన సర్వీసులు అందుబాటులో ఉంటాయని ఇండిగో తెలిపింది.

## రాష్ట్రమే ఫస్ట్... ప్రజలే ఫైనల్ అనే నినాదం కూటమి ప్రభుత్వ విధానం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
రాష్ట్ర ప్రజల బలమైన కోరికతో ఆవిర్భవించిన ప్రజా ప్రభుత్వ పాలనలో ఆరు నెలలు గడిచిపోయాయని, నిర్బంధంలో, సంక్షోభంలో, అభద్రతలో గడిపిన ఐదేళ్ల కాలాన్ని ఒక పీడకలగా భావించి తమ అభివృద్ధి కోసం, తమ పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. బాధ్యతలు చేపట్టిన తొలి క్షణం నుంచి ప్రజల ఆశలను, ఆకాంక్షలను తీర్చేందుకు తాను, తన మంత్రివర్గ సహచరులు కృషి చేస్తున్నట్టు చెప్పారు. గాడితప్పిన వ్యవస్థల్ని ఈ ఆరు నెలల్లో సరిదిద్దినట్టు తెలిపారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చి నిలబెట్టామన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సుపరిపాలనతో వేగవంతమైన నిర్ణయాలతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టామని వివరించారు. 'రాష్ట్రమే ఫస్ట్.. ప్రజలే ఫైనల్' అనే నినాదంతో ప్రతిక్షణం ప్రజలకు మంచి చేసేందుకు పనిచేస్తున్నామని, చేయాల్సింది ఎంతో ఉందనే బాధ్యతను గుర్తెరిగి ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్టు చెప్పారు. మీ ఆశీస్సులు, భాగస్వామ్యంతో స్వర్ణాంధ్ర - 2047 విజన్‌తో ఆంధ్రప్రదేశ్‌ను నెంబర్ 1 గా నిలబెడతామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## వైసీపీకి అవంతి శ్రీనివాస్ రాజీనామా



ప్రజాభూమిప్రతినిధి,విశాఖ:-
వైసీపీ పార్టీకి మరో భారీ షాక్ తగిలింది. ఆ పార్టీకి మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ రాజీనామా చేశారు. రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు జగన్, ఉత్తరాంధ్ర వైసీపీ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డికి పంపించారు. ఈ సందర్భంగా మీడియాతో అవంతి మాట్లాడుతూ... పార్టీ అధ్యక్షుడు జగన్ పై విమర్శలు గుప్పించారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే... ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడం సరికాదని ఆయన అన్నారు. ప్రభుత్వానికి కనీసం ఒక ఏడాది సమయం ఇవ్వాలని చెప్పారు. ఐదు నెలల సమయం కూడా ఇవ్వకుండానే ధర్నాలు చేయాలంటే ఎలాగని ప్రశ్నించారు. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును జగన్ గౌరవించాలని అవంతి అన్నారు. ఐదేళ్లు పాలించాలని కూటమికి ప్రజలు అవకాశం ఇచ్చారని వ్యాఖ్యానించారు. ఎన్నో పథకాలను అమలు చేసి కూడా... ఎన్నికల్లో ఓడిపోయామంటే... తప్పు ఎక్కడ జరిగిందో తెలుసుకోవాలని చెప్పారు. పార్టీ అనేది ప్రజాస్వామ్యబద్ధంగా ఉండాలని అన్నారు. వైసీపీ పాలనలో పార్టీ కార్యకర్తలంతా నలిగిపోయారని చెప్పారు. తాడేపల్లిలో కూర్చొని జగన్ ఆదేశాలు ఇస్తుంటారని... క్షేత్రస్థాయిలో ఇబ్బంది పడేది కార్యకర్తలని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీలో కార్యకర్తలకు గౌరవం లేదని విమర్శించారు. చిరంజీవిపై ఉన్న అభిమానంతో తాను రాజకీయాల్లోకి వచ్చానని... నిజయతీగా ప్రజలకు సేవ చేశానని తెలిపారు. వ్యక్తిగత కారణాల వల్లే తాను వైసీపీకి రాజీనామా చేస్తున్నానని చెప్పారు. తన కుటుంబానికి సమయం ఇవ్వాలనుకుంటున్నానని, తమ విద్యాసంస్థలను కూడా చూసుకోవాల్సి ఉందని తెలిపారు.

## ప్రభుత్వ స్కూళ్లలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కు, ఎకడమిక్ ఫలితాలకు పొంతన ఉండటం లేదు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
గత ఐదేళ్లలో విద్యారంగాన్ని పట్టించుకోలేదని, రాబోయే ఐదేళ్లలో మౌలిక సదుపాయాలు, ఫలితాలపై దృష్టిసారించి ఏపీ మోడల్ విద్యావ్యవస్థ రూపకల్పనకు అధికారులంతా నడుంబిగించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. సచివాలయంలో కలెక్టర్ల సమావేశంలో మానవవనరుల శాఖపై సమీక్షలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్ రోల్ మెంట్ పెరగాలని, జీరో డ్రాపవుట్స్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "ప్రభుత్వ స్కూళ్లలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కు, ఎకడమిక్ ఫలితాలకు పొంతన ఉండటం లేదు. పారదర్శకమైన విధానాలతో మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు చర్యలు తీసుకోవాలి. మౌలిక సదుపాయాలు, ఎకడమిక్ పెర్ఫార్మెన్స్ ను పొందుపరుస్తూ జిల్లాలవారీగా ప్రోగ్రెస్ రిపోర్ట్ కార్డులను అందజేస్తున్నాం. రాబోయే వంద రోజుల యాక్షన్ ప్లాన్ కు అనుగుణంగా అధికారులు దృష్టి సారించాలి. ముఖ్యంగా జిల్లా కలెక్టర్లు చిన్నారులకు అందించే మధ్యాహ్న భోజనంపై దృష్టి సారించాలి. పోషకవిలువలు కలిగిన పౌష్టికాహారం అందజేసేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. ఇందుకోసం లోకల్ మెనూతో మధ్యాహ్న భోజనం అందించే వెసులుబాటును కలెక్టర్లకు కల్పించాం. ఉన్నత విద్యలో కూడా హాస్టల్, భోజన సౌకర్యాలపై దృష్టిపెట్టాలి. ఇటీవల కాలంలో చాలా ఫిర్యాదులు వస్తున్నాయి. హాస్టళ్లలో పారిశుధ్య నిర్వహణ, కనీస మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి. ఇందుకోసం ప్రతివారం విద్యార్థులనుంచి ఫీడ్ బ్యాక్ తీసుకునే విధానాన్ని చేపట్టాం. ఫీడ్ బ్యాక్ ఆధారంగా మెస్, సౌకర్యాల మెరుగుదలకు చర్యలు చేపట్టాలి. పాఠశాలలు, కళాశాలల్లో మత్తుపదార్థాల నివారణకు డ్రగ్స్ వద్దు బ్రో పేరుతో పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నాం. అన్ని స్కూళ్లు, కాలేజీల్లో ఈగల్ టీమ్స్, క్లబ్స్ ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావాలి. కేజీ టు పీజీ కరిక్యులమ్ ప్రక్షాళనను చర్యలు చేపడుతున్నాం. అపార్ ఐడీ విషయంలో కొన్ని సమస్యలు తలెత్తాయి. దీనివల్ల తల్లిదండ్రులు ఇబ్బంది పడ్డారు. సాంకేతిక సమస్యలు అధిగమించి పారదర్శకంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులంతా కృషిచేయాలి" అని మంత్రి లోకేశ్ కోరారు.

## సరస్వతి పవర్ అసైన్డ్ భూములను వెనక్కి తీసుకుంటూ ప్రభుత్వం ఉత్తర్వులు!

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు కూటమి ప్రభుత్వం బిగ్ షాక్ ఇచ్చింది. సరస్వతి పవర్ అసైన్డ్ భూములను వెనక్కి తీసుకుంటూ ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. మాచవరం మండలంలోని 17.69 ఎకరాల భూములను వెనక్కి తీసుకుంటున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల వైఎస్ జగన్, ఆయన సోదరి షర్మిల, తల్లి విజయమ్మ ఆస్తుల వివాదం కోర్టుకు చేరింది. దాంతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు అధికారులు జగన్ తాలూకు మాచవరానికి చెందిన సరస్వతి పవర్ అసైన్డ్ భూములను పరిశీలించారు. ఈ సంస్థకు చెందిన భూములపై ఆరా తీయాల్సిందిగా అధికారులను పవన్ ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు అధికారులు ఆర్ఎస్ఆర్, ఎఫ్ఎంబీ రికార్డులను అధికారులు చెక్ చేశారు. మాచవరం ఎంఆర్ఓ క్షమారాణి, వీఆర్ఓ అఖిల్, ఆర్ఐ కోటేశ్వరరావు, సర్వేయర్ సాల్మన్ రాజు, దాచేపల్లి అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారి కే విజయలక్ష్మి, బీట్ ఆఫీసర్లు వెంకటేశ్వర్లు, మనోజ్.. సరస్వతి సిమెంట్, పవర్ భూములను క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. ఆ నివేదిక ఆధారంగా మాచవరం మండలంలోని 17.69 ఎకరాల భూములను వెనక్కి తీసుకుంటున్నట్లు సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది.

# కారు ఢీకొని ఎక్సైంజ్ కానిస్టేబుల్ కు తీవ్ర గాయాలు

ప్రజాభూమి పలాస:
పాత ఎన్ హెచ్ 5 రోడ్ కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో చిన్నబాడం -గరుడకండి మార్గమధ్యంలో బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగిందిఎక్సైజ్ కానిస్టేబుల్ అయినటువంటి చందు విధులు నిర్వర్తించి కొని తిరిగి ఇంటికి వస్తుండగా మార్గ మధ్యలో ఎదురుగా వస్తున్న కారు ఢీ కొట్టింది కానిస్టేబుల్ కు తీవ్ర గాయాలయ్యాయి కారు గల వ్యక్తిచిన్నభాడం నారా వెంకటేశ్వరరావు (లాయర్ )గా గుర్తించారు వెంటనే 108 సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.







## అల్పపీడనం ప్రభావంతో తిరుపతి జిల్లాలో వర్షాలు..!

ప్రజాభూమిప్రతినిధి,తిరుపతి:-
అల్పపీడనం ప్రభావంతో తిరుపతి జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు పొంగిపొర్లుతున్నాయి వాగులు. ఏర్పేడు మండలం గుడిమల్లం దగ్గర పాముల కాలువ ఉధృతిగా ప్రవహిస్తుంది. ఆరిణియార్ ప్రాజెక్టు నుండి ఐదువేల క్యూసెక్కుల నీటి విడుదల చేసారు అధికారులు. కాళహస్తి నుండి పిచ్చాటూరు వద్ద అరుణానది ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. సి.కె.పురం సమీపంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులో విద్యార్థులను వాగు దాటించిన స్థానికులు, ఐదు గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి.

ప్రజాభూమి



# వసతుల్లో ఎటువంటి లోపం లేకుండా చూసుకోండి

## విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

డిసెంబర్ 13, 2024 శుక్రవారం నాడు జరిగే స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ 2047 కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ వారి ఏర్పాట్లలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం నాడు ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ కార్యక్రమం నిర్వహణ లో భాగంగా వివిధ శాఖల సమన్వయంతో జరుగుతున్న కార్యక్రమ ఏర్పాట్లలో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొనే వారందరి కోసం విజయవాడ నగరపాలక సంస్థ వారు ఏర్పాటు చేసే త్రాగునీటి సరఫరా లో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, తాత్కాలిక మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉండేటట్టు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని, కార్యక్రమం ఏర్పాట్లలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలి అని అధికారులను ఆదేశించారు ఈ సమావేశంలో చీఫ్ సిటీ ప్లానెట్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇంచార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరింటెంటింగ్ ఇంజనీర్ (వర్క్స్) పి. సత్యనారాయణ, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రామ కోటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, ఎస్టేట్ ఆఫీసర్ టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో పాడిపశువు మృతి

ప్రజా భూమి, రామచంద్రపురం



రామచంద్రాపురం మండలం నెత్తకుప్పం పంచాయతీ,యల్వపురంలో నివసించు కామసాని మునిలక్ష్మి అనే మహిళా పాడి రైతులకు చెందిన ఆవు గురువారం సాయంత్రం చీకటి కోన వాగు ప్రవాహంలో కొట్టుకుని పోయి మృతి చెందినది.మేతకు తోలుకుని వెళ్లిన ఆవు భారీ వర్షంతో వుధృతంగా ప్రవహిస్తూవుండిన చీకటి కోన వాగు ప్రవాహంలో పడి కొట్టుకుపోయింది. స్థానికులు ఈ విషయాన్ని చూసి దగ్గరగా అరవడంతో సమీపంలోని వారందరూ పరుగున వచ్చారు. వాగు నీటిలో దిగ లేక పక్కనే వెలుపల వైపున వెళ్లి చూడగా ఒక చోట చెట్లలో తగులుకుని వున్న ఆవు కనపడింది.తాళ్ల సహాయంతో ఒడ్డుకు లాగారు.అప్పటికే పాడి ఆవు మృతి చెందినట్లు తెలుసుకున్నారు.ఆవు గత 15 రోజులకు ముందు 1.18 లక్షలకు కొనినట్టు బాధితురాలు ఆవేదన వ్యక్తంచేశారు.అప్పులు చేసి ఆవును కొంటే ఈ విధంగా వరద నీటిలో కొట్టుకునిపోయి మృతి చెందిందని చెప్పారు.

# భారీ వర్షాలతో స్తంభించిన రాకపోకలు

**అస్తవ్యస్తం మారిన జనజీవనం**

**లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే పులివర్తి నాని**





ప్రజా భూమి, రామచంద్రపురం

రామచంద్రాపురం మండలం రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు వంకలు ఉప్పొంగి రాకపోకలు స్తంభించడంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. మండలంలోని లోతట్టు ప్రాంతాలు కమ్మపల్లి, బ్రాహ్మణ కాలువ, పారకాల్వ, నెన్మురు నక్కల వాగు, రాయలచెరువు ను అధికారులతో కలిసి ఎమ్మెల్యే పులివర్తి నాని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజులగా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చిన్నపిల్లలు, వృద్ధులు, రైతులు వాగులు వంకల వైపు వెళ్లకూడదని సూచించారు. మండల అధికారులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని ముఖ్యంగా విద్యుత్ అధికారులు ఎక్కడ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల వల్ల ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా నాకు తెలియపరచాలని తెలిపారు. ఎమ్మెల్యే తో పాటు మండల తాహసిల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో ఇందిరమ్మ, ఇరిగేషన్ అధికారులు, విద్యుత్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మండల టిడిపి నాయకులు ఉన్నారు

# చంద్రగిరిముఖద్వారంమురికి నీటిమయం...!

## ఎమ్మెల్యేఅధికారులనుపలుమార్లు ఆదేశించిన ఆచరణ శూన్యం

ప్రజా భూమి,చంద్రగిరి:

చంద్రగిరి పట్టణానికి ముఖద్వారం అయినా వెంకటం పేట గ్రామం వద్ద తేలికపాటి వర్షానికి కూడా రోడ్డుపై మురికినీరు నిలవడంతో స్థానిక ప్రజలు,తిరుమలకు కాలినడకన వెళ్లే పాదచారులు,ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. చంద్రగిరికి ముఖద్వారం కావడంతో ఆ మార్గంలో తరచూ వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతూ ఉంటాయి. తేలికపాటి వర్షాలకు కూడా సమీప కాలవలోని మురికి నీరు రోడ్డు మీదకు రావడంతో ద్విచక్ర వాహనాలు నడిపేందుకు ఆటంకం కలుగుతుంది.ముఖ్యంగా ద్విచక్ర వాహనం నడుపుతున్న మహిళలు పలుమార్లు మురికినీటిలో పడి గాయాలుగాయాలు పాలవుతున్నారు.ఈ విషయంపై గత ఐదు సంవత్సరాలుగా మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్ళినా ఫలితం శూన్యంగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.మురికినీటితో వెంకటంపేట గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులపై ప్రస్తుత ఎమ్మెల్యే పులివర్తి నాని దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే త్వరితగతిన మురికి నీటిని తొలగించేందుకు పైప్ లైన్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ప్రస్తుతం కురుస్తున్నతేలికపాటి వర్షాలకు రోడ్లు నదులను తలపిస్తున్నాయి. వెంకటంపేట గ్రామస్తుల గృహాలలోకి నీరు రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా విష సర్పాలు ఇతర కీటకాలు మురికి నీటితో పాటు గృహాలలోకి రావడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని వెంకటంపేట గ్రామస్తులతో పాటు వాహనదారులు కోరుతున్నారు.



# రైతు గెలవాలి, వ్యవసాయం నిలవాలనేది చంద్రబాబు సంకల్పం

## -మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి:



రైతు గెలవాలి, వ్యవసాయం నిలవాలనేది చంద్రబాబు సంకల్పమని మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ...అంబటి రాంబాబు నేతృతంలో వైసీపీ బృందం నిరసన కార్యక్రమం చేపట్టనుండడం సిగ్గుచేటు. రాష్ట్రంలో జగన్ రెడ్డి బృందం వ్యవసాయరంగాన్ని దివాలా తీయించింది. రైతాంగాన్ని అష్ట కష్టాలు పెట్టింది. వైసీపీ నాయకులు అరాచక పాలన సాగించారు. అంబటి రాంబాబుతో కలిసిన బృందం వారి సహజత్వాన్ని బయ ట పెట్టబోతున్నారు. వ్యవసాయం పట్ల, రైతుల పట్ల వారి ఆలోచన సరికాదు. రైతులు ఆనందంగా, సంతోషంగా, పరిపుష్టిగా ఉండడం చూసి వారికి కడుపు మంట స్టార్టయింది, కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారు. గుండె తరుక్కుపోతోందని మాట్లాడుతున్నారు. చూడలేకపోతున్నామంటున్నారు. గత 5 సంవత్సరాలపాటు విత్తనం నుంచి విక్రయం వరకు రైతులను అడుగడుగునా దగా చేశారు. నాడు రైతులకు పూర్తిగా అన్యాయం జరిగింది. వైసీపీ బృందం రోడ్డుపైకి వచ్చి ధర్నాలు చేస్తాం అని చెబుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది. నిజమైన రైతులెవరూ వైసీపీ నాయకులు పిలవగానే నిరసన కార్యక్రమానికి వెళ్లరు. వైసీపీలో ఉన్న రైతులు సైతం వెళ్లరు. రోడ్డుపైకి వచ్చి నిరసన కార్యక్రమం పేరుతో రైతాంగానికి జరుగుతున్న మేలును ఆపడానికి ప్రయత్నం చేస్తున్నారు. రైతులు వైసీపీ నాయకుల మెడలో పాదరక్షల దండలు వేయడం ఖాయం. రైతుల వద్దకు వెళితే ఇదే సన్మానం జరుగుతుంది. గత ఐదు సంవత్సరాలుగా రైతులు కోల్పోయిన వాటిని కూటమి ప్రభుత్వం ఇస్తోంది. దెబ్బతిన్న వ్యవసాయ రంగాన్ని కూటమి ప్రభుత్వం గాడిలో పెడుతోంది. రైతును రాజుగా చూడాలనేదే చంద్రబాబు ఆలోచన. విజన్ 2047 డాక్యుమెంటరీలో వ్యవసాయ రైతాంగానికి పెద్ద పీట వేయనున్నారు. రైతాంగం నష్టపోయిన వాటిని పూడ్చే పనిలో నేటి కూటమి ప్రభుత్వం ఉంది. దీన్ని చూడలేక వైసీపీ నాయకులు రోడ్డుపైకి వచ్చి నిరసన తెలుపుతున్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఏ రోజైనా సూక్ష్మ పోషకాల గురించి సమీక్షించారా? నేడు రైతులు కార్యాలయాల చుట్టు తిరిగి వారు ఈ ఐదేళ్ల ల్లో నష్టపోయిన విషయాలను తెలుపుకుంటున్నారు. వైసీపీ హయాంలో భూసార పరీక్షలు లేవు, భూమికి సూక్ష్మ ధాతువులు అందించే పరిస్థితులు లేవు. రైతుల భూములు గుల్లబారిపోయాయి , తమ భూములు సారం కోల్పోయాయని రైతులు వాపోతున్నారు. వారిని ఆదుకోవాలని కూటమి ప్రభుత్వంతో రైతులు మొర పెట్టుకుంటున్నారు. రెవెన్యూ, ఇరిగేషన్, ఎనర్జీ శాఖలు వ్యవసాయ రంగానికి తోడై రైతాంగాన్ని ఉన్నత స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నాయి. వైసీపీ నాయకులు ఇప్పటికీ నీచంగా వ్యవహరిస్తున్నారు. రైతులు ఆనందంగా ఉంటే చూస్తూ ఓర్చుకోలేకపోతున్నారు. వైసీపీ హయాంలో సాలీన వెయ్యికి పైగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. వైసీపీ హయాంలో సేకరించిన ధాన్యమెంతో తెలపాలి. రైతులకు ఎంత మేర సహాయం చేశారో లెక్కలు తెలపాలి. వైసీపీ ప్రభుత్వం ఒక్క పంట కాలువలో కూడా పూడిక తీయలేదు. ఈ కారణంగా బుడమేరు పొంగి విజయవాడలో అపార నష్టం వాటిల్లింది. నీటిపారుదల రంగాన్ని నిర్వీర్యం చేశారు. వర్షం వస్తే వరదలుగా మారే పరిస్థితులు కల్పించారు. అందుకే రైతులు వైసీపీ ప్రభుత్వాన్ని దుర్మార్గ ప్రభుత్వం అంటున్నారు. ఈ 6 నెలల్లో వ్యవసాయ రంగానికి తోడ్పాటునందించి కూటమి ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని చాటుకుంది. చినుకు పడితే చాలు చిత్తడే.. చిత్తడి. ఇది వైసీపీ పాలనలోని పరిస్థితి. ఎక్కడైనా ధాన్యం సేకరణకు ఇబ్బందులుంటే తమ దృష్టికి తెస్తే ధాన్యం ఎత్తిస్తానని చంద్రబాబు స్వయంగా తెలపడం ఆయన దార్శనికతకు నిదర్శనం. వ్యవసాయం పట్ల , రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. వైసీపీ నాయకులు కల్లబొల్లి, నంగనాచి మాటలు మాట్లాడుతున్నారు. చంద్రబాబుపై బురద జల్లాలని చూస్తే.. సూర్యుడిపై ఉమ్మాలనుకునేవాడి మీదనే ఉమ్ము పడినట్లు అవుతుంది. జగన్ కు జగన్ పార్టీకి చెందిన అరాచక బృందానికి అవమానం కలుగుతుందే తప్ప వారు అనుకున్నది సాధించలేరు. జగన్, నీకు నీ పార్టీకి అరాచక బృదానికి మరోసారి అవమానం తప్పదు. మరోసారి శృంగాభంగామే కలుగుతుంది. కూటమి ప్రభుత్వం రూ.43,400 కోట్లు బడ్జెట్ లో కేటాయించి రైతులకు న్యాయం చేసింది. వ్యవసాయాన్ని, హార్టికల్చర్ ని, అనిమల్ హజ్బెండరీని , పశుగాణాభివృద్ధిని, కోళ్లఫారాలను వ్యవసాయాన్ని, వ్యవసాయ అనుబంధ రంగాల్ని కూటమి ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోంది. వైసీపీ ప్రభుత్వం లోప భూయిష్ట విధానాలతో వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసింది.

# డిశెంబర్ 17న విజయవాడలో పర్యాటక పెట్టుబడిదారుల సదస్సు

**రెండవ రోజు కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి**

**నూతన పర్యాటక పాలసీ, పీపీపీ విధానంలో ఎలా ముందుకు వెళ్లాలన్న అంశంపై కాన్ క్లేవ్ లో చర్చిస్తామన్న మంత్రి దుర్గేష్**

**అందరి ఆలోచనలతోనే పర్యాటకం అభివృద్ధి**

**కాన్ క్లేవ్ కు జిల్లాల కలెక్టర్లను ప్రత్యేకంగా ఆహ్వానిస్తామన్న మంత్రి కందుల దుర్గేష్**



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించినందుకు, అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టుల నిధుల మంజూరులో చొరవ చూపించిన సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి దుర్గేష్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి: శాసనసభ్యులు, పెట్టుబడిదారుల కోరిక మేరకు డిసెంబర్ 17న విజయవాడలో పర్యాటక పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. వెలగపూడి సెక్రటేరియట్ 5వ బ్లాక్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రెండవ రోజు జరిగిన కలెక్టర్ల సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి కోసం విజయవాడలోని హోటల్ వివంతలో పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. కాన్ క్లేవ్ లో నూతన పర్యాటక పాలసీ, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్ నర్ షిప్ (పీపీపీ) విధానంలో ఎలా ముందుకెళ్లాలి అనే అంశాలను కూలంకషంగా వివరిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెట్టుబడిదారుల ఆసక్తులను తెలుసుకుని భవిష్యత్ లో ఆ దిశగా ముందుకు వెళ్తామని మంత్రి తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ అడిగిన వెంటనే పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఢిల్లీ పర్యటనలో పలువురు కేంద్ర మంత్రులను కలిసి సాస్కి స్కీమ్ ద్వారా అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులకు సంబంధించిన నిధులు మంజూరు చేయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ వారి కృషి స్ఫూర్తిదాయకమని తెలిపారు. గడిచిన ఆరు నెలల కాలంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పర్యాటక అభివృద్ధి కోసం పలువురు ఎమ్మెల్యేలు పలు ప్రతిపాదనలు తీసుకొచ్చారని వివరించారు. తమ ప్రాంతాల్లో పర్యాటకంగా అభివృద్ధి చేయాల్సిన అంశాలను ఎమ్మెల్యేలు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఏ ప్రాంతాల్లో పెట్టుబడి పెట్టాలని భావిస్తున్నారో తెలుసుకునేందుకు విజయవాడలో నిర్వహించే కాన్ క్లేవ్ ఉపయోగపడుతుందని భావిస్తున్నామని మంత్రి అన్నారు. కాన్ క్లేవ్ కు జిల్లా కలెక్టర్లను ప్రత్యేకంగా ఆహ్వానిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ల సలహాలు, సూచనలు పర్యాటకాభివృద్ధికి ఉపయోగపడతాయని తాము భావిస్తున్నామన్నారు. కాన్ క్లేవ్ లో కేంద్ర ప్రభుత్వ సహకారం, పీపీపీ విధానం, అవసరమైతే పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్ట్ నర్ షిప్ (పీ4 విధానం) తదితర అంశాలను క్రోడీకరించి రూట్ మ్యాప్, సమగ్ర నివేదిక తయారు చేసుకొని భవిష్యత్ లో ఆ దిశగా ముందుకు వెళ్తామని మంత్రి కందుల దుర్గేష్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# మహిళ కుటుంబానికి లైంగికంగా వేధింపులు

- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితులు ఫిర్యాదు
- భూ కబ్జాల సమస్యలపై క్యూ కట్టిన అర్జీదారులు
- అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్సీ, శాసనమండలి చీఫ్ విప్ అనురాధ, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జా బాబురావు

ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి:

గత ఐదేళ్ల పాలనలో వైసీపీ మూకలు చేసిన ఆరాచాకాలు, అక్రమాలు, భూకబ్జాలు నేటికి ప్రజలను వెంటాడుతూనే ఉన్నాయి. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఎమ్మెల్సీ, శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ వజ్జా బాబురావు వినతులను స్వీకరించారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఫోన్లలో అధికారులతో మాట్లాడి వెంటనే అర్జీలను పరిష్కరించేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. సత్యసాయిజిల్లా, ధర్మవరం పట్టణానికి చెందిన శ్రీ లక్ష్మీ అనే మహిళ విజ్ఞప్తి చేస్తూ.. కుళాయప్ప అనే వ్యక్తి ఇంటిలో ఒంటరిగా ఉన్న సమయంలో తన పై లైంగికదాడి చేసి ఫోటోలు, వీడియోలు తీసి ఎవరికైనా చెబితే చంపేస్తానని, తనలోపాటు తన కూతుర్లను లైంగికంగా వేధిస్తున్నాడని ఫిర్యాదు చేసింది. అతని పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

నద్యాల జిల్లా, ఫ్యాపిలి మండలం, నల్లమేకలపల్లికి చెందిన పి.హరిబాబు చౌదరి అనే వ్యక్తి విజ్ఞప్తి చేస్తూ..శ్రీకుమార్ అనే వ్యక్తి ఉమ్మడి అనంతపురం డిష్ టీవి డీలర్ షిప్ కాంట్రాక్ట్ ఇస్తానని రూ.7.5లక్షలు తీసుకొని కాంట్రాక్ట్ ఇవ్వకుండా, డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేశాడు. అతనిపై తగిన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు.

కడప జిల్లా, మైలవరం మండలం, నార్జంపల్లె గ్రామానికి చెందిన అంబాపురం సుబ్బరాయుడు అనే వ్యక్తి విజ్ఞప్తి చేస్తూ.. జమ్మలమడుగు మండలం, మోరంపూడి గ్రామంలో కొనుగోలు చేసిన 12 సెంట్ల భూమిని జంపన చిన్న మద్దిలేటి అనే వ్యక్తి ఆన్ లైన్ లో ఎక్కించుకొని తన భూమిని కబ్జా చేశారని ఫిర్యాదు చేశారు.

గుంటూరు జిల్లా మంగళగిరి మండలం, నవులూరు గ్రామానికి చెందిన సౌగంధి అనే మహిళ విజ్ఞప్తి చేస్తూ..కాకర్లమూడి దుర్గరావు అనే వ్యక్తి కాలనీలోని అందరిని బెదిరిస్తూ ఇబ్బందికి గురిచేస్తున్నాడు. ప్రశ్నించిన వారిపై ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతానని భయపెడుతున్నాడు. అతనిపై కఠిన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు.

కడప జిల్లా, జమ్మలమడుగు టౌన్ కు చెందిన నీలి చిన్న వెంకట రమణ అనే మహిళ విజ్ఞప్తి చేస్తూ..తన తండ్రి వారసత్వంగా ఇచ్చిన ఆస్తిని నీలి రామకృష్ణయ్య, నీలి శ్రీనివాసులు తప్పుడు పత్రాలు సృష్టించి తన భూమిని కబ్జా చేశారని గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసింది. తప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ప్రశ్నించినందుకు దాడి చేస్తామని బెదిరిస్తున్నారు. తనకు న్యాయంగా రావాల్సిన భూమిని ఇప్పించి వారి నుంచి తనకు రక్షణ కల్పించాలని కొరారు.

# శ్రీ భవిష్య స్కూల్లో గీత జయంతి శ్లోకాలు కంఠస్థ పోటీలు

ప్రజాభూమి నర్సీపట్నం



గీత జయంతి సందర్భంగా శ్రీ భవిష్య స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో భగవద్గీత శ్లోకాలు కంఠస్థ పోటీలు వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి పెద్ద కోడలు డాక్టర్ సువర్ణ గారు హాజరయ్యారు. ఇస్కాన్ ప్రతినిధులు రోహిణి దాసు గారు, మురళి దాసు గారి ఆధ్వర్యంలో పోటీలు జరిపారు.పోటీల్లో విద్యార్థులు శ్రద్ధతో పాల్గొని శ్లోకాలను రాగయుక్తంగా పాడారు. ఈ సందర్భంగా డాక్టర్ సువర్ణ మాట్లాడుతూ, చిన్న వయసు నుంచే భగవద్గీత శ్లోకాలను ఇంత చక్కగా శ్రద్ధగా పఠించడం అనేది ఎంతో ఆశ్చర్యకరమని, ఇది స్కూల్ యాజమాన్యం ఇచ్చే విలువైన మార్గదర్శకత్వానికి నిదర్శనమని తెలిపారు. పాఠశాల యాజమాన్యాన్ని ఆమె ప్రత్యేకంగా అభినందించారు.పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి విజయ్ కుమారి గారు మాట్లాడుతూ, భగవద్గీత శ్లోకాల పఠనం విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, మరియు ఉచ్చారణపై సరైన పట్టును అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జాలమురి బంగారు రాజు గారు, జాలమురి జోగారావు, జాలముడి రాజ్ కుమార్ పాఠశాల టీచర్స్, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది

## శాసనసభ్యులు- చిర్రి బాలరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం రక్షణ కోసం పాటుపడుతుందని పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు. జీలుగుమిల్లి మండలం జగన్నాధపురం గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి మీ భూమి – మీ హక్కు రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు, జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవి కుమార్ పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా భూమి సంబంధించిన సమస్యలపై రెవెన్యూ సదస్సు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మీ అభివృద్ధి కోసం మీ సంక్షేమ కోసం మీ రక్షణ కోసం కూటమి ప్రభుత్వం శ్రమిస్తోందని తెలియజేశారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండో సంతకంతో ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేయడం జరిగింది అని అన్నారు. అనంతరం ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి మండల అధ్యక్షులు పసుపులేటి రాము, జిల్లా సంయుక్త కార్యదర్శి మద్దు తేజ ,ఇంచార్జ్ డి టి సరిపల్లి సత్యనారాయణ రాజు , చిర్రి శ్రీను, మడివి నారాయణ, కోర్రి అశోక్, జమ్మి గోపి మరియు కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రణాళికబద్ధంగా పోలవరం నియోజకవర్గం అభివృద్ధి

## పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజాభూమి, బుట్టాయగూడెం



నియోజకవర్గంలోని ఏడు మండలాల కూటమి నాయకుల సహకారంతో పోలవరం నియోజకవర్గాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తామని పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు అన్నారు. నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణపై ఏడు మండలాల కూటమి పార్టీల మండల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గంలో ఐదు మండలాల్లో నీటి వినియోగదారుల సంఘాలు ఉన్నట్లు చెప్పారు. జిల్లాలోని 354 సాగునీటి సంఘాలకు ఎన్నికల నిర్వహణ ఏపీ ఎఫ్ఎంఐఎస్ యాక్ట్ 1997 ప్రకారం సజావుగా ఎన్నికలు జరిగే విధంగా కూటమి నాయకులందరూ సహకరించాలని కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలోని ఏడు మండలాలలో ప్రధాన సమస్యలపై నాయకులతో సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి కూటమి పార్టీల మండల అధ్యక్షుల సహకారంతో ప్రణాళికలను రూపొందించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో కూటమి పార్టీల మండల అధ్యక్షులతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాటు సారా తయారీ స్థావరాలపై దాడి

ప్రజాభూమి,టి.నరసాపురం.



ప్రోహిబిషన్ %౮% ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ ,ఏలూరు, శ్రీలత మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ %౮% ఎక్సైజ్ ఆఫీసర్ (డి.పి.ఈ. ఓ) ఏలూరు జిల్లా వారి ఆదేశాలు ప్రకారం చింతలపూడి ప్రోహిబిషన్ %౮% ఎక్సైజ్ స్టేషన్ పరిది లో గల టి.నరసాపురం మండలం మద్యాన్నపు వారి గూడెం గ్రామంలో నాటు సారాయి స్థావరాల పై దాడులు నిర్వహించగా మద్యాన్నపువారి గూడెం గ్రామమునకు చెందిన తాడిపర్తి వెంకట రమణ అను వ్యక్తి కు సంబంధించిన 10 లీటర్ల నాటు సారాయిను స్వాధీన పరుచుకొని, నాటు సారాయి తయారీకి పనికి వచ్చే ఎనిమిది ప్లాస్టిక్ డ్రమ్ములలో నిల్వ ఉంచిన సుమారు 200 లీటర్ల పరిమాణము లో ఉన్న మొత్తం (1600) లీటర్ల బెల్లపు ఊటను పూర్తిగా ధ్వంసం చేసి, సదరు వ్యక్తి పై స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ నందు పరారీ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. టి.నరసాపురం మండలం, మక్కినవారిగూడెం గ్రామంలో పాత బెల్ట్ షాపు నిర్వాహకుడు కేసులో ముద్దాయి అయిన దొంతు కౌసల్యారావు ను 129 బి.ఎన్. ఎస్. ఎస్ చట్టం ప్రకారం ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ తహసీల్దార్ టి.నరసాపురం వారి ఎదుట హాజరు పరచి బైండ్ ఓవర్ నమోదు చేయడమైనది ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహారావు ,అబ్దుల్ ఖలీల్, మరియు సిబ్బంది పాల్గొన్నట్లు ఎక్సైజ్ సి.ఐ పి.అశోక్ తెలిపినారు .

# కార్యకర్తలకు అన్ని విధాల అండగా నిలుస్తాం

## - మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



వైఎస్ఆర్సిపి కి చెందిన ప్రతి నాయకునికి, కార్యకర్తకు పార్టీ అన్ని విధాల అండగా నిలుస్తుందని పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. బుట్టాయగూడెం కు చెందిన వైస్సార్సీపీ నాయకుడు, మాజీ ఎంపీటీసీ అరుణ భర్త నక్కా శివాజీ తండ్రి మహా లక్ష్మయ్య ఇటువల అనారోగ్య కారణంగా మృతి చెందదంతో గురువారం బుట్టాయగూడెంలో శివాజీ స్వగృహంలో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మహా లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీకి ప్రతి కార్యకర్త నాయకుడు ఎంతో విలువైన వారిని అన్నారు. ప్రతి ఒక్కరికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉండటమే కాకుండా, తగిన విధంగా గుర్తించి, గౌరవిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు ఆరేటి సత్యనారాయణ, దొండపాటి బాలు,తగరం వెంకటేష్ ,నిమ్మలగూడెం సర్పంచ్ బన్నే బుచ్చిరాజు,ఉండ్రాజవరపు పెంటయ్య, చిడిపి గంగారావు, మర్రి దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఓసీ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ ఆహ్వాన పత్రిక విడుదల..

ప్రజా భూమి భీమవరం



విద్యుత్తు ఓసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆలపాటి రఘునాథ్ బాబు గురువారం ఆవిష్కరించారు. ఈనెల 27వ తారీకు నెల్లూరులో జరిగే డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి జిల్లాలోని సభ్యులందరూ విచ్చేయాలని డిస్కమ్ జనరల్ సెక్రటరీ తురగా రామకృష్ణ కోరారు.. జిల్లాలోని సమస్యలను యస్ఈ దృష్టికి తీసుకెళ్లారు.. ఈ సందర్భంగా యస్ఈ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వినియోగదారులకు మంచి సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈ టెక్నికల్ ఎం ఝాన్సీ, ఏవో ఫైనాన్స్ కే గౌరీ, ఏడిఈ సతీష్, జిల్లా కార్యదర్శి ఎం నిరంజన్, నరసాపురం డివిజన్ కార్యదర్శి సిహెచ్ వెంకటరాజు, రామకృష్ణ రాజు, ఏఈలు పెద్దిరాజు, వర్మ, తదితరులు పాల్గొన్నారు..

# కోట మండలంలో నకిలీ జీడిపప్పు హల్చల్ కోట్లాది రూపాయలు వ్యాపారం

## ఇటువైపు అధికారులు కన్నెత్తి చూడరు

ప్రజాభూమి ప్రతినిధి, ఏలూరు

జీడిపప్పు ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం ఏ శుభకార్యం జరిగిన ఏ కార్యక్రమం జరిగిన చిన్న పెద్ద తేడా లేకుండా జీడిపప్పులు వాడటం నేటి రోజుల్లో సర్వసాధారణంగా మారింది. ఒకప్పుడు ఉన్నత వర్గాలు మాత్రమే ప్రాముఖ్య పరిస్థితి. ఆ స్థితి నుండి నేడు ప్రతి ఒక్కరు జీడిపప్పు లేని వంటకం లేదంటే ఆశ్చర్యకరం. దీన్ని వ్యాపారస్తులు మూడు పూలు ఆరు కాయలుగా నకిలీ జీడిపప్పును చలామణి చేస్తున్నారు. దీనిలోబద్ద, గుండు, నలుసు వంటి గ్రేడింగ్లు ఉంటాయి. దీనిలో ప్రధానంగా గుండు పప్పును నకిలీన్ తయారుచేసి మార్కెట్లోకి బుచ్చలవిడిగా వదులుతున్నారు. ప్రజల ప్రాణాలు ఎటు పోతే మాకేంటి, మా వ్యాపారం సాగుతుంది. కోట్ల రూపాయలు వెనకేసుకుంటున్నాం అనే ధోరణి తప్ప ప్రజల ప్రాణాలు పట్టించుకునే పరిస్థితి



లేదు. కామవరపుకోటలో నకిలీ జీడిపప్పు వ్యాపారం విచ్చలవిడిగా సాగుతుంది. ఇక్కడ జరిగే వ్యాపారానికి, జమ ఖర్చులు ఉండవు, ఒకవేళ ఉన్న నామమాత్రపు కచ్చులే తప్ప ఆడిటులతో దొరికే అంత చూపించరు అనేది జగమెరిగిన సత్యం. ప్రతిరోజు ఇక్కడ నుండి ఆటోలు, టాటా వ్యాన్లు, ఆర్టీసీ బస్సు లలో వ్యాపారాలు సాగిస్తూ ఉంటారు. ఏ ఒక్క లగేజీకి ఎన్వాయిసులు, బిల్లులు ఉంటే ఒట్టు. నిజమైన జీడిపప్పు ఒక అంగుళం ఉంటే నకిలీ జీడిపప్పు దానికంటే పరిమాణంలో బాగుంటుంది. ఒకవేళ ఎవరైనా అడిగితే ఇది పలాస, ఇది గుడివాడ, ఇది నెల్లూరు, పేర్లు చెబుతూ రేటు తక్కువ క్వాలిటీ అంటూ చలామణి చేస్తూ ఉంటారు. పప్పు అమ్మని తర్వాతే డబ్బులు ఇస్తారు. దీంతో ఈ ప్రాంతం నుండి రాష్ట్ర నలుమూలలతో పాటు, తెలంగాణ కూడా ఎగుమతి చేస్తారు. ఒకప్పుడు దివాలా తీసిన వ్యాపారులు, కోట్లాది రూపాయలు టర్న్ అవర్ చేస్తున్నారు. నిజమైన జీడిపప్పు కొద్దిగా తీపిగా ఉంటుంది. నకిలీ జీడిపప్పు చప్పగా ఉంటాయి. నకిలీ జీడిపప్పు కంటే నిజమైన జీడిపప్పు బరువు ఎక్కువగా ఉంటుంది. ఇవన్నీ ఎవరు చూస్తారు. తెచ్చామా కార్యక్రమాలు నిర్వహించామా అనేది చూస్తారు తప్ప నకిలీ గుర్తించడం కష్టం. దీన్ని ఆసరాగా చేసుకొని జీడిపప్పు తో ప్రజలు ప్రాణాలు తో ఆట్లాడుకుంటు న్నారు. కోట్లు గడిస్తున్నారు. అధికారులు స్పందించి జీడిపప్పు కేటుగాళ్ళు ఆటలు కట్టించాలని ప్రజల కోరుతున్నారు.

# గిరిజన ఎస్జిటి, సిఆర్ టి ల అక్రమ డిప్యూటేషన్లను రద్దుచేయాలి.: ఐటిడిఎ టీచర్స్ జెఎసి.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఎస్ జి టి, సి ఆర్ టి లను సుదూర ప్రాంతాలకు, ఇతర జిల్లాలకు డెప్యూటేషన్ చేయడంపై ఐటిడిఎ టీచర్స్ ఐక్య కార్యాచరణ కమిటీ నిరసన వ్యక్తం చేసింది. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గురువారం ఐటిడిఎ టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీచర్స్ జేఏసీ కన్వీనర్ మొడియం గంగరాజు మాట్లాడుతూ తక్షణమే గిరిజన సంక్షేమ శాఖ ఎస్ జి టి, సి ఆర్ టి లకు ఇచ్చిన డిప్యూటేషన్ ఉత్తర్వులను వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జేఏసీ అధ్యక్షుడు కోర్స సతీష్ మాట్లాడుతూ అక్రమ డిప్యూటేషన్లను రద్దుచేసి, ప్రశాంత వాతావరణంలో విద్యార్థులకు విద్యాబోధన చేసే అవకాశం ఉపాధ్యాయులకు కల్పించాలని కోరారు. ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జలగం రాంబాబు మాట్లాడుతూ నియమ, నిబంధనలకు విరుద్ధంగా ఉపాధ్యాయులను ఇతర జిల్లాలకు చేసిన డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని అన్నారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అల్లాడి రాజు మాట్లాడుతూ ఎస్జిటి, సి ఆర్ టి ల డిప్యూటేషన్లు ఏజెన్సీలోని అన్ని నియమ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని, ఈ ఉత్తర్వులను వెంటనే వెనుకకు తీసుకోవాలని అన్నారు. దొరమామిడి పాఠశాల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు కారం భాస్కర్ మాట్లాడుతూ ఈ అక్రమ డిప్యూటేషన్ వలన ఈ ప్రాంత విద్యార్థులవిద్యా ప్రమాణాలు తగ్గిపోతాయని, వెంటనే డిప్యూటేషన్ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి కొమరం అర్జునరావు(వైఎస్ఆర్ టిఎఫ్), పాయం పోశియ్య (,టిడబ్ల్యుఏటియు), ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సరియం నాగేశ్వరరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజా రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 14వ తేదీ నుంచిజాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు..

ప్రజాభూమి భీమవరం



జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను డిసెంబర్ 14 నుండి డిసెంబర్ 20 వరకు విద్యుత్ శాఖ ఆధ్వర్యములో నిర్వహించ నున్నట్లు ఎ.పి.ఇ.పి.డి.సి.ఎల్ ఎస్.ఇ ఆలపాటి రఘునాథ్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా విద్యుత్ పొదుపు అవగాహన ర్యాలీలు జిల్లా ప్రధాన కేంద్రము డివిజన్ కేంద్రములలో నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా జిల్లా వ్యాప్తముగా విద్యుత్ పొదుపుపై పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తామన్నారు. అంతే కాకుండా స్వయం సహాయక మహిళ బృందాలతో ముగ్గుల పోటీలు నిర్వహించి మరియు వారికి ఇంధన సంరక్షణ పద్ధతులు మరియు స్టార్ రేటెడ్ గృహోపకరణాల ప్రయోజనాలపై అవగాహన కల్పించుట జరుగుతుందన్నారు. "విద్యుత్ పొదుపు ఆవశ్యకత మరియు నూతన సాంకేతిక విజ్ఞానము" అనే అంశముపై నిష్ణాతులచే ఇంజనీరింగ్ కాలేజీల్లో వర్క్ షాపులు నిర్వహిస్తారన్నారు. విద్యుత్ పొదుపు ఆవశ్యకత గురించి వినియోగదారులతో అన్ని విద్యుత్ కార్యాలయముల యందు అవగాహన సదస్సులు నిర్వహించబడునన్నారు. విద్యుత్ పొదుపుపై అవగాహన కొరకు గ్రామీణ ప్రాంతములలో జానపద కళాకారులు మరియు జన విజ్ఞాన వేదిక కార్యకర్తలతో ప్రదర్శనలు ఏర్పాటు చేయబడునన్నారు. విద్యుత్ పొదుపు ఆవశ్యకతపై పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలకు డిసెంబర్ 20న బహుమతుల ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంధన వారోత్సవాలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా విజయవంతం చేయాలని కోరారు.

# కాకినాడ సెజ్, సీపోర్టులను బెదిరించి లాక్కున్నారు: రైతులకు టీడీపీ ద్వారానే న్యాయం

## మాజీ ఎమ్మెల్యే వర్మ

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



తుపాకులు చూపించి బెదిరించి భయపెట్టి కాకినాడ సెజ్, సీపోర్టులను వాటాలుగా విభజించి మాజీ సీఎం వైఎస్ జగన్ తన బినామీలకు ధారాదత్తం చేసి రైతులకు అన్యాయం చేశారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ అప్పటి వైసీపీ పాలనపై గురువారం విరుచుకు పడ్డారు. సెజ్ కోసం సేకరించిన సుమారు 2000 ఎకరాల డీ నోటిఫికేషన్ భూమిలో 14 ఎకరాల భూమిని అప్పటి మంత్రి, తుని ఎమ్మెల్యే దాడిశెట్టి రాజా కొనుగోలు చేసింది వాస్తవం కాదా అని వర్మ వారిని ప్రశ్నించారు. తమ టీడీపీ ప్రభుత్వం రైతులకు పెట్టేదే గాని వారిని దోచుకునేది కాదని వారిపై ఆయన మండిపడ్డారు.

కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో కాకినాడ సెజ్, సీపోర్ట్ గురించి తమ కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఆయన ఖండించారు. తమ ప్రభుత్వం రైతులకు ఏ విధంగా న్యాయం చేసిందో, చేయనుందో తెలియ జేసేందుకు వైసీపీ నేతలైన దాడిశెట్టి రాజా, వంగా గీత, కురసాల కన్నబాబులకు ఛాలెంజ్ చేశానని అయినా వారు దాన్ని స్వీకరించలేదన్నారు. సెజ్ రైతులకు ఎకరాకి 10 లక్షలు పరిహారం ఇస్తే చాలని అప్పటి మంత్రి రాజా సమక్షంలో జీవోను రిలీజ్ చేశారని ఇప్పుడు దానిపై ఆయన గగ్గోలు పెట్టడం ఏంటంటూ ప్రశ్నించారు. సెజ్ రైతుల భూములను దాడిశెట్టి లాంటివారు చాలామంది దోచుకున్నారని వారందరినీ వెలికి తీస్తానని వర్మ చెప్పారు. యనమల మంత్రిగాను తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అమ్మిన భూములకు సుమారుగా 8వేల ఎకరాలకు గాను 160 కోట్లు ఇచ్చిన ఘనత అప్పటి సీఎం చంద్రబాబు అని చెప్పారు. టీడీపీ, చంద్రబాబు ఎల్లప్పుడు రైతుల పక్షపాతిగా ఉంటామని త్వరలోనే రైతులకు పరిహారం ఇచ్చేందుకు కమిటీ ఏర్పాటు చేసి దోషులను శిక్షించి రైతులకు న్యాయం చేస్తామన్నారు అలాగే అరవిందో కాలుష్యం నుంచి మత్స్యకారులను ఆదుకుంటామని చెప్పారు. సెజ్, సీపోర్ట్ ఏ విధంగా జగన్ రెడ్డి అండ్ గ్యాంగ్ దక్కించుకున్నారో తాను చెప్పేందుకు వర్మ సిద్ధమన్నారు. ఐదేళ్ళు మంత్రిగా రాజా నిద్రపోయి నేడు రైతులపై కపట ప్రేమ, కన్నీళ్లు కార్చడం రైతులు గ్రహించాలని చెప్పారు. తమ టిడిపి ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం ఆపాలని లేనిపక్షంలో ఇంకా ఎంతమంది బినామీ దారులు రైతుల భూములు లాక్కున్నారో బహిర్గతం చేస్తానని వర్మ హెచ్చరించారు.

ఈ సమావేశంలో పట్టభద్రుడు ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం, టీడీపీ నాయకులు సత్యానంద రెడ్డి, సూరిబాబు, దావీదు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో యాదవ సంఘం బలోపేతానికి చర్యలు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడతో పాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో యాదవ సంఘాన్ని బలోపేతం చేసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా యాదవ సంక్షేమ సంఘం వ్యవస్థాప అధ్యక్షుడు యనమల కృష్ణుడు పేర్కొన్నారు. గురువారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు కుండల సాయి కుమార్ యాదవ్, అతని మిత్రులను కాకినాడలోని కుండల స్వగృహంలో కలిశారు. కాకినాడ వచ్చిన కృష్ణుడికి సాయికుమార్ శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణుడు, సాయికుమార్ కొంతసేపు ముట్టడించారు. జిల్లాలో యాదవ సంక్షేమ సంఘానికి, అభివృద్ధికి తగు చర్యలు చేపట్టాలన్నారు. త్వరలోనే భారీ ఎత్తున సభ నిర్వహించి యాదవుల అభివృద్ధికి మార్గదర్శకాలు విడుదల చేస్తామని వారు చెప్పారు. కుండల సాయి వెంట యాదవ సంఘం నాయకులు కుండల హేమంత్, మన్నే నాగేశ్వరరావు, నంబారి రమ, శీను యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ

# సాగు నీటి సంఘాలకు రైతు బాంధవులకు చోటివ్వండి క్యాడర్‌కు యనమల దిశానిర్దేశం



ప్రజా భూమి తుని

రైతాంగం కష్ట సుఖాల్లో పాలుపంచుకుని ప్రభుత్వ చేయూతతో అన్నదాతకు అండగా ఉండేవారికి నీటి సంఘాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు,శాసన మండలిలో అధికార పక్ష నేత యనమల రామకృష్ణుడు పార్టీ శ్రేణులకు సూచించారు .నీటీసంఘాల ఎన్నికల నేపధ్యంలో ఇవాళ తేటగుంటలోని క్యాంప్ కార్యాలయంలో ముఖ్య నాయకులతో యనమల సమావేశమైయ్యారు.రాజకీయ సమతుల్యం పాటిస్తూనే రైతుపక్షపాతిగా వ్యవహరించే వారికి చోటు కల్పిస్తే అత్యుత్తమంగా ఉంటుందని యనమల పేర్కొన్నారు.ఆదిశగా ఎంపిక ప్రక్రియ ఉండాలన్నారు సీనియర్ నేత యనమల రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈసమావేశంలో చింతంనీడి అబ్బాయి,ఎస్ ఎస్ఎల్ రాజు, ఇనుగంటి సత్యనారాయణ,గాడి రాజబాబు,అంకారెడ్డి రమేష్, దంతులూరి శ్రీనివాసరాజు,కుర్రా వెంకట రమణ,కొయ్యా కేశవ్ కుసుమంచి సత్యనారాయణ,మల్ల గణేష్,కుక్కడపు బాలాజీ,అరిగెల నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు

# ఏలేశ్వరం మండలంలో పలు గ్రామాలలో బిజెపి బూత్ అధ్యక్షులు నియామకం

## - బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మడి వెంకట్రావు వెల్లడి



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలంలోని వివిధ గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ బూత్ స్థాయి అధ్యక్షులను ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మిడి వెంకట్రావు ఆధ్వర్యంలో గురువారం నియమకాలు చేపట్టారు.ఈ సందర్భంగా కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు ఉమ్మిడి వెంకట్రావు మాట్లాడుతూ ఏలేశ్వరం రూరల్ మండల అధ్యక్షులు కూరాకుల రాజా అధ్యక్షతన జే.అన్నవరం,తూర్పులక్ష్మీపు రం గ్రామం లో భారతీయ జనతా పార్టీ 6 వ బూత్ అధ్యక్షుడు ను నియామకం చేసామన్నారు .ఈ నియామకాల్లో భాగంగా జే. అన్నవరం 6 నెంబర్ బూత్ కు అధ్యక్షులుగా జంగారెడ్డి వీర భద్రరావు ని,తూర్పు లక్ష్మీపురం గ్రామంలో 8 వ బూత్ అధ్యక్షునిగా మీసాల వీరాబాబు ని 9వ బూత్ అధ్యక్షునిగా పతివాడ వెంకటేశ్వరరావు ని అధికారికంగా నియమించడం జరిగిందని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకినాడ జిల్లా బి. జె. పి. ఉపాధ్యక్షుడు ఉమ్మడి వెంకట్రావు, రూరల్ మండలం రిటర్నింగ్ ఆఫీసర్ మరియు ఏఆర్ఓ ఊటా వీరబాబు సమక్షంలో నియామపకం జరిగినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ జాతీయ జీవిత సాఫల్య పురస్కార్ అవార్డులు

ప్రజాభూమి గండేపల్లి



ప్రముఖ అంబేద్కర్ వాదులు కోరుకొండ చిరంజీవి, గండేపల్లి మండలం మురారి గ్రామానికి చెందిన రత్నం ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దారా యేసురత్నం మరియు జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గొట్టిముక్కల అనంతరావు లకు గద్దర్ జాతీయ జీవిత సాఫల్య పురస్కార్ అవార్డులు ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా గన్నవరంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ గద్దర్ కుమార్తె తెలంగాణ సాంస్కృతిక సారథి వెన్నెల గద్దర్ చేతుల మీదుగా ఈ ఈ అవార్డును వారు స్వీకరించారు. దశాబ్దాల కాలం నుండి తాడిత పీడిత బడుగు బలహీన వర్గాల కోసం వారు చేస్తున్న కృషిని ప్రోత్సహిస్తూ వారికి ఈ అవార్డును అందజేశారు. మమత స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సమితి వ్యవస్థాపకులు కోరుకొండ జాన్ కళావేదిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు బివివి సత్యనారాయణ, మాజీ శాసన సభ్యురాలు పాముల రాజేశ్వరి, జడ్పిటిసి సభ్యులు ప్రసన్నకుమార్, మాజీ ఏఎంసీ చైర్మన్ అరిగెల బలరామ్మూర్తి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు తాళ్లూరు బాబు రాజేంద్రప్రసాద్ అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు గండి స్వామి ప్రసాద్ దళిత నాయకులు పల్లి చక్రవర్తి న్యాయవాదులు వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు అభినందించారు.

# రామచంద్రపురంలో ఘనంగా మహా అన్న సమారాధన

ప్రజాభూమి జగ్గంపేట

కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవాలు ముగింపు సందర్భంగా ఆలయం వద్ద సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ ఆధ్వర్యంలో గురువారం మహా అన్న సమారాధన నిర్వహించారు. జగ్గంపేట నియోజకవర్గ జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, తుమ్మలపల్లి సాయి చందు ఏర్పాట్లను పర్యవేక్షించారు. జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం షష్టి మహోత్సవాలు అనంతరం ఈ మహా అన్న సమారాదాన ఏటా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, పిఠాపురం జనసేన ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్,టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు,ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్, %ఎబఝ% చైర్మన్ తుమ్మల బాబు, మేడా గురుదత్త ప్రసాద్ తదితర ప్రముఖులు హాజరై సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించారు. అదేవిధంగా చుట్టుపక్కల గ్రామాల నుంచి దాదాపు 20వేల మంది పైగా భక్తులు హాజరై అన్న ప్రసాదం స్వీకరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.



# నిరసన దీక్షలు ఆపని జీడిపిక్కల కార్మికులు: 27వ రోజు ఆకారంతో జీడిపిక్కల పరిశ్రమ కార్మికులు నిరసన

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం చిన్నింపేట జీడిపిక్కల ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న వారిని అర్థాంతరంగా ఫ్యాక్టరీ మూగియడంతో వీధిన పడ్డ కార్మికులు చేస్తున్న నిరసన దీక్షలు 27వ రోజు కి చేరాయి. ఈ సందర్భంగా కార్మికుల గురువారం 27 వ రోజు ఆకారంతో నిరసన వ్యక్తం చేయడం చేసారు. ఈ సందర్భంగా కార్మికులు చేసే పోరాటానికి సిపిఐ (యంఎల్)లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మానుకొండ లచ్చుబాబు, జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జున్ రావులు తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెట్టు బడిదారులు నిరంతరం కార్మికుల శ్రమను దోచుకుంటారని లాభాలు వచ్చిన తర్వాత కార్మికులను నడిరోడ్డుపై పడేస్తారని విమర్శించారు . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులు కాలరాస్తూ యాజమాన్యులకు అనుకూలంగా చట్టాలు తీసుకురావడం , యాజమాన్యం కార్మికుల





చట్టాలను ఉల్లంఘించడం చేస్తున్నాయని ఈ రోజు కార్మికులు 409 మంది ఉపాధి లేక వారి కుటుంబాలలు ఇబ్బంది పడతుంటే రాష్ట్ర ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినట్లు కూడా లేదని వ్యాఖ్యానించారు. ఎటువంటి అనుమతులు లేకుండా చట్ట వ్యతిరేకంగా ఫ్యాక్టరీని మూసివేయడం అన్యాయమని అన్నారు. తక్షణమే ప్రభుత్వం యాజమాన్యం పై చర్యలు తీసుకుని మూసివేతకు కారుకులైన వారైనాకఠినంగా వ్యవహరిం చాలని సూచించారు.కార్మికులకు సిపిఐ (ఎంఎల్ )లిబరేషన్ పార్టీ తరుపున సంపూర్ణ మద్దతు తెలియ జేస్తున్నామని ,మీ పోరాటం విజయవంతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యుడు రొంగల ఈశ్వరరావు కార్మికుల యూనియన్ నాయ కులు అనిశెట్టి వీరబాబు ,చక్రధర్, గోవిందు ,ఆది ,రవి, వీరబాబు, అన్నపూర్ణ, దేవి, చంటి,తదితరులు పాల్గొన్నారు

# పాలు రైతుకు పూర్తి తోడ్పాటు అందిస్తాం : హెరిటేజ్ ఫుడ్స్ అధ్యక్షుడు సాంబశివరావు

ప్రజా భూమి కోటనందూరు



రైతు సంక్షేమమే హెరిటేజ్ డైరీ లక్ష్యం అని హెరిటేజ్ అద్యక్షుడు డాక్టర్ ఏం సాంబశివరావు అన్నారు కోటనందూరు శివారులో హెరిటేజ్ వద్ద పాల ఉత్పద్దర్ల సమావేశం జరిగింది ముందుగా మెడికల్ క్యాంపు ప్రారంభించి అనంతరం హెరిటేజ్ ఆధ్వర్యంలో నడుస్తున్న స్టాల్స్ ను పరిశీలించారు అనంతరం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరిశీలించారు ముందుగా గోపూజ చేసిన అనంతరం లో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో 19లక్షల లీటర్ల పాల సేకరణ చేస్తున్నామన్నారు ఈ పాల సేకరణ లో పట్నాలలో 15 లక్షల కుటుంబాలు వాడుతున్నాయన్నారు మహిళ సాధికారత లక్ష్యంగా మహిళా రైతులకు రుణాలు అందించే విధంగా చర్యలు చేపడుతున్నామని అందులో భాగంగా రైతులకు గ్రూప్ ఇన్సూరెన్స్ తక్కువ ధరకే నాణ్యమైన పశుదానా తదితరులు అందిస్తున్నామన్నారు శాఖ రిజైన్ పరిధిలో సుమారు రెండు లక్షల పాలసేకరణ చేస్తున్నామని తెలిపారు బయ్యవరం బొబ్బిలి పామూరు సెంటర్లో పాల ఉత్పత్తిని పెంచేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో హెరిటేజ్ హెడ్ ప్రక్రియమెంట్ ఇన్పుట్స్ ఎస్ రామ్మోహన్ రావు వైస్ ప్రెసిడెంట్ వి దివాకర్ డిప్యూటీ మేనేజర్ సయ్యద్ మేరా న్యూ ఇండియా టిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ సన్ కోటనందూరు మేనేజర్ ఆర్ వై నాయుడు హెరిటేజ్ రైతు సంక్షేమ అధికారి డాక్టర్ బానోతు శ్రీను రీజనల్ హెడ్ పి తులసి నాయుడు లంక భారతి దేవి తదితరులు పాల్గొన్నారు.

# ఏసుప్రభు చూపిన శాంతి మార్గంలో ప్రజలంతా నడవాలి

## ఏసుక్రీస్తు సిలువపై కార్చిన రక్తంతోనే పాప క్షమాపణ జరుగుతుంది ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సఖిరెడ్డి విజయ బాబు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏసుప్రభు చూపిన శాంతి మార్గంలో ఈ భూమి మీద పుట్టిన ప్రతి ఒక్కరూ పాటించాలని ఏలేశ్వరం లోని జీసస్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు,విజయ ఫౌండేషన్ అధినేత ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఎస్ విజయబాబు గురువారం పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక శ్రీనివాస్ నగర్ కాలనీ లో సేనాధిపతి చిన్న రాజు (ల్యాబ్ రాజు),రేవతి దంపతులు నిర్వహించిన క్రిస్మస్ ఐక్య వేడుకల్లో డాక్టర్ విజయబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అన్ని దేశాలు జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఏసుప్రభు చూపిన శాంతి మార్గంలో నడవడం ద్వారా పరలోక ప్రాప్తి లభిస్తుందన్నారు. ఏసుప్రభు భూమి మీద పుట్టి ప్రజలందరికీ శాంతి సందేశం అందించి పరలోక ప్రాప్తికి ఆయన వేసిన మార్గమే నిజమైన క్రిస్మస్ అన్నారు. ప్రపంచ దేశాలు ఎక్కువగా పూజించే దేవుడుఏసుక్రీస్తు అన్నారు. ఏసుక్రీస్తు ద్వారానే ప్రతి కుటుంబము శాంతి సమాధానం తో ఉంటుందని ఆయన సిలువపై కార్చిన రక్తంతో మానవులు చేసే పాపము నుండి విముక్తి కలుగుతుందన్నారు. సిలువపై ఏసుక్రీస్తు రక్త ప్రోత్సరణ జరగడంతో పుట్టకతో పాపి అయిన



మానవుడు తన పాప క్షమాపణకై ఆయనపై భారం వేసి ప్రార్థన చేసుకుంటూ తన తప్పులను ఒప్పుకుంటే క్షమించే దేవుడుగా ప్రసిద్ధి చెందాడన్నారు. ఏసుక్రీస్తు ద్వారానే ప్రతి ఒక్కరూ పరలోక ప్రాప్తి చెందుతారని డాక్టర్ విజయబాబు బైబిల్ లోని సత్యమైన వాక్యాలను బోధించారు. ప్రపంచ దేశాల మధ్య ప్రేమ పూర్వక వాతావరణ నెలకొంటుంది అన్నారు.ఈ వేడుకల్లో పాస్టర్ ఏలియా,సేనాధిపతి కృష్ణ,సేనాధిపతి శాంత,రౌతు సహదేవుడు,కే నారాయణరావు,ఎం.గంగ రాజు,కే. తాతాజీ,సుధీర్ తదితర దైవ సహాయకులు క్రీస్తు శాంతి బోధలను నిర్వహించారు.

# ఘనంగా హిజ్రా క్రిస్మస్ వేడుకలు

ప్రజాభూమి,కాకినాడ రూరల్

క్రిస్మస్ వేడుకలు పురస్కరించుకొని కాకినాడ జిల్లా గొర్రిపూడి గ్రామంలో జీసస్ ప్రేయర్ టవర్ చర్చ్ అధ్యక్షులు రెవరన్ జి.జాన్ ప్రసాద్ ఆధ్వర్యంలో హిజ్రా క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిధులుగా నపుంసకుల భారతదేశంలో మొట్ట మొదటి ఇవాంజలిస్ట్ డాక్టర్ కె.అంజలి,డాక్టర్ రుతూ జాన్ పాల్, పాల్గొన్నారు.కాకినాడ పరిసర ప్రాంతాల్లో ఉన్న సుమారు 300 మంది హిజ్రాలు హాజరైయ్యారు.చర్చి పాస్టర్ రెవరన్ జాన్ ప్రసాద్ హిజ్రాలకు నూతన వస్త్రాలు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు.. హిజ్రాల్లో ఉద్యోగం చేస్తున్న వారిని, ఉన్నత విద్య అభ్యసించిన వారిని ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా చర్చి పాస్టర్ మాట్లాడుతూ హిజ్రాల సంఘంలో అనేక మంది ఉన్నత విద్యలు అభ్యసించి ఉన్నత మైన స్థానంలో ఉన్నారని,సమాజంలో హిజ్రాలను చిన్న చూపు చూస్తారని,సమాజంలో అనేక సందర్భాల్లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్ని జీవిస్తున్న వారికి ప్రతి ఒక్కరూ అండగా ఉండి ప్రేమతో మెలగాలని కోరారు.ఈకార్యక్రమంలో కాకినాడ రూరల్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం కోకో ఆర్డినేటర్ కటకంశెట్టి ప్రభాకర్,( బాబి)



తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, యంగ్ మైండ్ వ్యవస్థాపకులు వాకాడ వెంకటరమణ (చిన్న మాస్టర్ ) ఫాస్టర్ బ్రానహ కుమార్,బ్రదర్ ఏనోష్ కుమార్ , ఎక్స్ ఎంపీపీ గుల్లుపల్లి శ్రీనివాసరావు,కరప టిడిపి మండల అధ్యక్షులు దేవ్ వెంకన్న, మట్ట ప్రకాష్ గౌడ్, కౌజు నెహ్రూ, సంఘా నాయకులు ప్రేమ్ కుమార్, క్రైస్తవ సోదరులు,తదితరులు పాల్గొన్నారు.

# గత వైసిపి భూ అవకతవకల పరిష్కార కోసమే రెవిన్యూ సదస్సులు

## కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్...



ప్రజా భూమి జగ్గంపేట

గోకవరం మండలం కృష్ణుని పాలెంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించిన అధికారులు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జ్యోతుల నవీన్ కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించిన నవీన్ కుమార్ మాట్లాడుతూ..ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని,వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అధికారులు మీ గ్రామాలకు వచ్చి సమస్యలను పరిష్కరిస్తారని,రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు.

గత వైసిపి ప్రభుత్వం లో భూ ఆక్రమణల తో అమాయక ప్రజలు రైతులు చాలా ఇబ్బంది పడ్డారని, వాటిని పరిష్కరించడమే ముఖ్య ఉద్దేశంగా కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు మాట్లాడుతూ కృష్ణుని పాలెం రెవిన్యూ సర్వేనెంబర్1లో పోడు భూములను సాగు చేసుకుని రైతులు తోటలు పెంచాలని, వాటికి పట్టాలను ఇప్పించవలసిందిగా ఆయన కోరారు. అదేవిధంగా గత వైసిపి ప్రభుత్వంలో నివాస యోగ్యంకాని ఇళ్ల స్థలాలు కేటాయించారని, ప్రజలు ఇళ్ల పట్టాలను తిరిగి అధికారులకు అప్పచెప్పడం జరిగిందనన్నారు. ఊరికి దగ్గరకు అనువైన ప్రదేశంలో ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సిందిగా నవీన్ ను కోరిన కన్నబాబు. స్థానిక ఈ ఎమ్మార్వో సాయి ప్రసాద్ మాట్లాడుతూ రైతుల నుంచి వచ్చిన ప్రతి అర్జీకి తక్కువ సమయంలోనే పరిష్కారం చూపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో గోవిందు,క్లస్టర్ ఇంచార్జ్ లు ఉంగరాల రాము,అడపా భరత్ కుమార్, మాజీ సొసైటీ చైర్మన్ దాసరి తమ్మనదొర, మాజీ జెడ్పిటిసి పాలూరి బోసు బాబు, తంటికొండ దేవస్థానం మాజీ చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర , మలిరెడ్డి సిరి, బద్దిరెడ్డి రవి, గెడ్డం బాబు, మండిగ బాలాజీ,మండిగ గంగాధర్, గుండా శివప్రసాద్, కొంగరపు రాజు,అల్లాడ అరుణ, బోలగుండ రాజారెడ్డి,మండిగ శ్రీనివాస్, గొర్రిపూడి పోసి బాబు,సిద్ధ సురేష్, అమరా దొర, దిబ్బ శ్రీను,మిరప పండు, రైతులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జ్యోతిష్యులు పెండ్యాలకు డాక్టరేట్ ప్రధానం!

## పలువురు అభినందనలు



ప్రజాభూమి ,రామచంద్రపురం.

రామచంద్రపురం పట్టణానికి చెందిన చెందిన జ్యోతిష్యులు పెండ్యాల సూర్యనారాయణ శర్మ కు డాక్టరేట్ తోపాటు జ్యోతిష్య ఆచార్య పురస్కారం ఈ మేరకు చిత్తూరు జిల్లా తిరుపతి మహతి ఆడటోరియంలో డాక్టరేట్ ప్రదానం జరిగింది. బెంగళూరుకు చెందిన ఎస్ వి వి యూనివర్సిటీ లో మెడికల్ అస్ట్రాలజిలో పీహెచ్డీ పూర్తి చేసిన సందర్భంగా ఆయనకు ఈ నెల 11 వ తేది బుధవారం యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన స్నాతకోత్సవం సభలో డాక్టరేట్ తో పాటు జ్యోతిష్య ఆచార్య పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా రామచంద్రపురం గాయత్రి బ్రాహ్మణ సమితి ట్రస్ట్ అధ్యక్షులు విల్లూరి కృష్ణనంద మూర్తి, తటవర్తి రాఘవరాజు, ఆరాధి శ్రీధర్, తటవర్తి శ్రీనివాస్, బంధకవి రామారావు, బులుసు శివశంకర శాస్ట్రీ తదితరులు డాక్టరేట్ గ్రహీతకు అభినందనలు తెలియజేసారు.

# కుయ్యేరులో వైఎస్ఆర్సిపి శ్రేణులు సమావేశం!



ప్రజాభూమి ,రామచంద్రపురం.

ఛలో అమలాపురం కార్యక్రమంలో భాగంగా కాజులూరు మండలం కుయ్యేరు గ్రామంలో వైఎస్ఆర్ సీపీ శ్రేణులు సమావేశం అయ్యారు ఈ మేడకు గురువారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు శుక్రవారం జరగబోయే చలో అమలాపురం అన్నదాతకు అండగా వైఎస్ఆర్సిపి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్లకు వినతి పత్రం అందజేయడం కార్యక్రమం కోసం కుయ్యేరు గ్రామంలో రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ పిల్లి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేసి దిశ నిర్దేశం చేసారు ఈ సమావేశంలో ఆయనతోపాటు కాజులురు మండల జడ్పీటీసీ,వెనుక వెంకట సుబ్బారావు , కుయ్యేరు సర్పంచ్ కృష్ణమూర్తి , పెద్దిరెడ్డి వెంకటరమణ, మాత మురళి,పోతురాజు బాబూరావు, మట్ట ఆదినారాయణ,ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ద్రాక్షారామం భీమేశ్వర స్వామి హుండీ లెక్కింపు!



ప్రజాభూమి, రామచంద్రపురం

శ్రీ మాణిక్యాంబా సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం ద్రాక్షారామంలో దేవస్థానం నందు హుండీల లెక్కింపు కార్యక్రమం జరిగినది. సెప్టెంబర్ 26 నుంచి డిసెంబర్ 12 వరకు 78 రోజులకు గాను ఆలయ హుండీల ద్వారా ఆదాయం రూ. 56,01,095/-రూపాయలు, బంగారం 94.100, వెండి గ్రా 552 ,అలాగే అన్నదానం హుండీల ద్వారా ఆదాయం 1,09,670/-రూపాయిలు వచ్చినట్లు దేవస్థాన సహాయ కమిషనర్ అల్లు వెంకట దుర్గా భవాని తెలియజేసారు. ఈ ఉండిల లెక్కింపు కార్యక్రమంలో రామచంద్రాపురం డివిజన్ ఇన్స్పెక్టర్ బాలాజీ రాంప్రసాద్ , అర్చకులు సిబ్బంది సేవా సిబ్బంది, భక్తులు ముప్పనపల్లి గణేష్, నామ వెంకన్న బాబు , దవులూరి రామకృష్ణ, పెంకే సాంబశివరావు, అల్లం రామకృష్ణ , ఆళ్ల బుజ్జి , నవీన్ , కర్ర నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో భూ వివాదాల పరిష్కారానికి వేదిక రెవెన్యూ సదస్సులు

## దొమ్మేరు రెవిన్యూ సదస్సు లో 30 అర్జీలు

## కొవ్వురు ఆర్డిఓ రాణి సుస్మిత.

ప్రజా భూమి కొవ్వూరు

గ్రామస్థాయిలో భూ వివాదాల పరి ష్కారానికి రెవె న్యూ సద స్సులు ఉ పయోగపడతాయ ని కొవ్వురు ఆర్డి ఓ రాణి సుస్మి త అన్నారు. దొమ్మేరు గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సులో సుస్మిత పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆర్డీవో సుస్మిత మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు భూ వి వాదాలను తగ్గించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

భూసమస్యల పరిష్కారానికి ఎలాంటి రుసుమూ ఉండదని తెలిపారు. సమస్యల పరిష్కార మార్గం కోసం మండల కేంద్రంలో అందుబాటులో ఉంటామని, ఎప్పుడైనా వొచ్చి మీ అర్జీ ఇవ్వ వచ్చు అని పేర్కొన్నారు. వ్యయ ప్రయాసలకోర్చి రాజమండ్రి కలక్టరేట్ కు రావడం జరుగుతోందని, ఇకపై ఇక్కడే మీ అర్జీలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

33 రోజుల్లో భూ వివాదాలు కొలిక్కి వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నా రు. రెవెన్యూ సదస్సుల్లో వివిధ అర్జీ ల పరిష్కా రాన్ని రోజువారీగా పరిశీ లన చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెవెన్యూ సమస్యలు పరిష్కార చర్యలు తీసుకున్నట్లు బాధితు లకు తెలుగులోనే రసీదు, తిరుగు సమాధానం ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గ్రామస్థాయిలో భూ వివాదాల పరి ష్కారానికి, 22%ఊా%, ఫ్రీ హోల్డ్, భూ ఆక్రమణ లకు సంబంధించిన ఫిర్యాదు లను, వివిధ సమస్యల పరిష్కారా నికి రెవెన్యూ సదస్సులు ఉపయోగపడతాయని తెలిపారు. మండల స్థాయి అధికారులు రెవె న్యూ సదస్సుల్లో అందుబాటులో ఉంటారని, ఈ అవకాశాన్ని ప్రజలు, రైతులు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటి తాహిసిల్దార్, ఎం. దుర్గాప్రసాద్, మండల ఎండోమెంట్ ఆఫీసర్, ఎం సూర్య ప్రకాష్ రావు, రీ సర్వే డిటి, ఎస్. కృ ష్ణ, సర్పంచ్ తానేటి కుమారి, ఎంపీ టీసీ, హెచ్. సరోజినీ, ఆర్ ఐ, బి. వి శ్వేశ్వర రావు, పెండ్యాల శివరామ కృష్ణ, బాబురావు, కే . పకీర్, వీ ఆర్వో లు, టి. సుబ్రమణ్యం, షేక్ హుస్సేన్, కె.వి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# నేడు ఛలో అమలాపురం కార్యక్రమానికి తరలి రండి

## వైసీపీ ఇన్చార్జ్ సూర్య ప్రకాష్ పిలుపు.

## పోస్టర్ ని ఆవిస్కరించిన వైఎస్ఆర్సిపి శ్రేణులు.

ప్రజాభూమి,రామచంద్రపురం.



అన్నదాతకు అండగా శుక్రవారం నిర్వహించనున్న ఛలో అమలాపురం కార్యక్రమానికి నియోజకవర్గ వైయస్సార్ సిపి శ్రేణులు భారీగా తరలిరావాలని రామచంద్రపురం నియోజవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి పిల్లో సూర్య ప్రకాష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూశుక్రవారం ఉదయం 8.00 గంటలకు రామచంద్రాపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా రైతు సమస్యలపై అమలాపురంలో జిల్లా కలెక్టర్కి వినతిపత్రం అందజేయడానికి స్థానిక నాయకులు, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు,సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తీరంలో రావాలని కోరారు .అన్నదాతకు అండగా వైయస్సార్సీపి తరపున రాష్ట్ర అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకుదగా చేస్తున్న కూటమి సర్కార్ పై నిరసన గళం విప్పేందుకుడిసెంబర్ 13న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాన్సెలింగ్ జిల్లా కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయాలనికి రైతులతో ర్యాలీ గా వెళ్లి వినతి పత్రం అందజేయనున్నట్లు తెలియజేశారు.తక్షణమే రైతుకు పెట్టుబడి సాయం ఏడాదికి రూ 20,000 ఇవ్వాలని,సూపర్ సిక్స్ హామీని కూటమి ప్రభుత్వం అమలు చేయాలనిధాన్యానికి కనీసం మద్దతు ధర ఇవ్వాల్సిందేనని ,దళారీ వ్యవస్థను తొలగించాలని తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని. తేమ లెక్కలతో రైతులను ఇబ్బంది పెట్టడం మానుకోవాలని తదితర డిమాండ్లతో పాటుఉచిత పంటల బీమా పునరుద్ధరించాలని, రైతుపై అదనపు భారం మోపే చర్యలను మానుకోవాలనేపలు డిమాండ్ల తో కలెక్టర్ కు వినతిపత్రం ఎవరు ఉన్నట్లు ఇవ్వనున్నట్లు సందర్భంగా తెలిపారు.

# విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియం లో రాష్ట్ర స్థాయి కార్యక్రమం

## స్థానిక ఆనం కళా కేంద్రంలో జిల్లా స్థాయి కార్యక్రమానికి ఏర్పాట్లు

## విజయవాడ నుంచి టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టరు ప్రశాంతి దిశా నిర్దేశం

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



స్వర్ణాంధ్ర విజన్ 2047 , వికసిత భారత్ 2047 దిశగా డాక్యుమెంటరీ రూపకల్పన నేపధ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం లో ఒక కేటగిరిలో ప్రముఖులు, ఇంకో కేటగిరిలో విద్యావేత్తలు, పారిశ్రామిక వేత్తలు, స్వచ్ఛంధ సంస్థలు, స్టార్టప్, విభిన్న రంగాల్లో ప్రతిభా వంతులు, వివిధ కమిటీలలో సభ్యులు, మూడో కేటగిరిలో స్థానికులుతో మేధోమధన కార్యక్రమం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు.

గురువారం ఉదయం విజయవాడ నుంచి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డిఆర్వో టి సీతారామ మూర్తి, సిపివో ఎల్. అప్పలకొండ, ఆర్డీవో రాణి సుస్మిత, ఆర్ కృష్ణ నాయక్ లు , యితర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా నుంచి మూడు కేటగిరి ల కింద ప్రాతినిధ్యం వహించాల్సి ఉంటుందని కలెక్టరు ప్రశాంతి తెలియ చేశారు.

ప్రముఖ వ్యక్తులు, విద్యావేత్తలు, పారిశ్రామిక వేత్తలు, స్వచ్ఛంధ సంస్థలు, రైతుల ఉత్పత్తి సంస్థ ప్రతినిధులు, అభ్యుదయ రైతులు, స్టార్టప్ విభిన్న రంగాల్లో అభివృద్ధి చూపే వ్యక్తులు , స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు, ప్రజల, మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పించే దిశలో పనిచేసే వ్యక్తులు, సంస్థల ప్రతినిధులు భాగస్వామ్యం తో కూడిన మూడు బృందాలను విజయవాడ పంపడం జరుగుతుందని పేర్కొన్నారు. అదే విధంగా జిల్లా స్థాయిలో కూడా ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు తెలిపారు. స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో ఆమేరకు ఏర్పాట్లు చెయ్యాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి పార్లమెంట్ సభ్యులను, శాసన మండలి సభ్యులను, శాసన సభ్యులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమం కి హాజరు కాలేని ప్రజా ప్రతినిధులు జిల్లా స్థాయి కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం ఉందని, ఆమేరకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. అదే విధంగా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులును మునిసిపల్ కమిషనర్ లు, తహాశీల్దార్లు ఆహ్వానించాలన్నారు. ఈ ఇన్విటేషన్లు ప్రతి ఒక్కరికీ వాట్సాప్ ద్వారా అందచేసి,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్పష్టం చేశారు. రెవిన్యూ, ప్లానింగ్, వ్యవసాయ, జిల్లా గ్రామీణాభివృద్ధి, మునిసిపల్, విద్యా శాఖ, పరిశ్రమలు తదితర శాఖల అధికారులు సమన్వయం చేసుకోవడం ద్వారా కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని కలెక్టరు పేర్కొన్నారు.

# హై స్కూల్ ప్లస్ స్కూల్ పేరును జిల్లా పరిషత్ జూనియర్ కాలేజీ గా మార్చాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు వినతి పత్రం

ప్రజాభూమి జగ్గంపేట



స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జడ్పీ పిజిటి ఆంధ్రప్రదేశ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కలిసి ప్రస్తుతం కొనసాగుతున్న హై స్కూల్ ప్లస్ పేరును జిల్లా పరిషత్ జూనియర్ కాలేజీ గా పేరు మార్చాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులు బీవీ కామరాజ్ కుమార్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా డిప్లయ్ మెంట్ పై పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లను శాశ్విత ప్రాతిపతికిన జూనియర్ లెక్చరర్ గా నియమించాలని నాలుగు గ్రూపులను ఏర్పాటు చేసి కో ఎడ్యుకేషనల్ కాలేజీ గా మార్చాలని గత రెండు సంవత్సరాల గా ప్రస్తుతం పని చేస్తున్నటువంటి ఉపాధ్యాయుల ద్వారా జగ్గంపేట నియోజకవర్గం అత్యుత్తమైనటువంటి ఫలితాలు సాధించడం జరిగిందని ఈ వ్యవస్థ వల్ల పేద బడుగు బలహీన వర్గాలు అయినటువంటి బాలికలు చదువు కొనసాగించడానికి అవకాశం కలుగుతుందని ఈరోజు జగ్గంపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే నెహ్రూను కలిసి వి న తి ప ్ర త ్ ం అందజేశామని అన్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే నెహ్రూ ప్రభుత్వానికి నివేదిక పంపించి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, ధర్మరాజు, నాని బాబు, సత్యవతి, రాము, లక్ష్మీనారాయణ, తపసం, సూర్యనారాయణ, అచ్చన్న తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా......

## ముదునూరి మురళీకృష్ణంరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆవిష్కరణ.

ప్రజాభూమి శంఖవరం :





కష్టంలో ఉంటే ఆదుకునే వారు చాలా తక్కువ మంది. ఉన్నంతలో సాయం చేసేవారు ఇంకొంతమంది. నిరుపేదల కష్టం ఆయనకు తెలిస్తే వెంటనే స్పందించే తత్వం ఆవ్యక్తిది. ఆయనే ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత ముదునూరి మురళీకృష్ణంరాజు. మనం బాగుంటే సరిపోదు మన చుట్టుపక్కవాళ్ళు కూడా బాగుండాలి అనే సిద్ధాంతంతో ముదునూరి ఆయన పేరు మీద ట్రస్ట్ నెలకొల్పారు. గురువారం ప్రత్తిపాడు విచ్చేసిన శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి, శ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి చేతుల మీదుగా ముదునూరి మురళీకృష్ణంరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆవిష్కరింపజేశారు. స్వామీజీలు ఇరువురు మాట్లాడుతూ మీరు చేస్తున్న సేవకు భగవంతుడు ఎల్లవేళలా అండగా నిలుస్తాడని ముదునూరిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత ముదునూరి మురళీకృష్ణంరాజు ప్రజాభూమి తో చరవాణిలో మాట్లాడుతూ నియోజకవర్గంలో కష్టాల కడలిలో ఉన్న వారిని ఆదుకోవడమే లక్ష్యంగా చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేశామన్నారు. ట్రస్ట్ నిరుపేదలకు అండగా నిలుస్తుందని, విద్య, వైద్యం, అన్నదానం, వస్త్రదానం, నిరుపేదల గృహాలకు, కళ్యాణానికి తన వంతు ఆర్థిక సహాయం అందించి అండగా నిలుస్తుందని అన్నారు. ప్రతి వ్యక్తిలో మానవత్వం ఎదుటివారికి సహాయం చేయాలనే సంకల్పం ఉంటే దానిని మించిన సేవ లేదని, మనిషి సంపదలో ఎంతోకొంత వెచ్చించి ఆపదలో ఉన్న వారిని ఆదుకున్నప్పుడే మనిషి జీవితానికి సార్ధకత ఏర్పడుతుందని, నిరుపేదలకు అండగా నిలవడంతో పాటు, పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను, తనను అభిమానించే వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని మురళీకృష్ణంరాజు తెలిపారు.

# గత వైసిపి భూ అవకతవకల పరిష్కార కోసమే రెవిన్యూ సదస్సులు

## కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్...

ప్రజా భూమి జగ్గంపేట



గోకవరం మండలం కృష్ణుని పాలెంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించిన అధికారులు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జ్యోతుల నవీన్ కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించిన నవీన్ కుమార్ మాట్లాడుతూ..ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని,వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అధికారులు మీ గ్రామాలకు వచ్చి సమస్యలను పరిష్కరిస్తారని,రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు.

గత వైసిపి ప్రభుత్వం లో భూ ఆక్రమణల తో అమాయక ప్రజలు రైతులు చాలా ఇబ్బంది పడ్డారని, వాటిని పరిష్కరించడమే ముఖ్య ఉద్దేశంగా కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు మాట్లాడుతూ కృష్ణుని పాలెం రెవిన్యూ సర్వేనెంబర్1లో పోడు భూములను సాగు చేసుకుని రైతులు తోటలు పెంచాలని, వాటికి పట్టాలను ఇప్పించవలసిందిగా ఆయన కోరారు. అదేవిధంగా గత వైసిపి ప్రభుత్వంలో నివాస యోగ్యంకాని ఇళ్ల స్థలాలు కేటాయించారని, ప్రజలు ఇళ్ల పట్టాలను తిరిగి అధికారులకు అప్పచెప్పడం జరిగిందనన్నారు. ఊరికి దగ్గరకు అనువైన ప్రదేశంలో ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సిందిగా నవీన్ ను కోరిన కన్నబాబు. స్థానిక ఈ ఎమ్మార్వో సాయి ప్రసాద్ మాట్లాడుతూ రైతుల నుంచి వచ్చిన ప్రతి అర్జీకి తక్కువ సమయంలోనే పరిష్కారం చూపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో గోవిందు,క్లస్టర్ ఇంచార్జ్ లు ఉంగరాల రాము,అడపా భరత్ కుమార్, మాజీ సొసైటీ చైర్మన్ దాసరి తమ్మనదొర, మాజీ జెడ్పిటిసి పాలూరి బోసు బాబు, తంటికొండ దేవస్థానం మాజీ చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర , మలిరెడ్డి సిరి, బద్దిరెడ్డి రవి, గెద్దం బాబు, మండిగ బాలాజీ,మండిగ గంగాధర్, గుండా శివప్రసాద్, కొంగరపు రాజు,అల్లాడ అరుణ, బోలగుండ రాజారెడ్డి,మండిగ శ్రీనివాస్, గొర్రిపూడి పోసి బాబు,సిద్ధ సురేష్, అమరా దొర, దిబ్బ శ్రీను,మిరప పండు, రైతులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాభూమి, పులివెందుల



ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ నజీర్ అహ్మద్ పిలుపునిచ్చారు గురువారం మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద రంగాపురంలో తాసిల్దార్ నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి రెవిన్యూ సదస్సుపై ప్రజలకు అవగాహన కల్పించారు అనంతరం రెవిన్యూ సదస్సులో రైతుల సమస్యలను సానుకూ లంగా విని అర్జీలను స్వీకరించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.రెవెన్యూ సదస్సులో భూమి , రెవెన్యూ సమస్యలపై ఇచ్చే అర్జీల్లోని అంశాలకు సంబంధించి రికార్డులు సక్ర మంగా ఉంటే సత్వరమే పరిష్కారం దక్కుతుంద న్నారు. రెవెన్యూ పరిధిలోని ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తూ వస్తున్నామని భూ సమస్యలు ఏవైనా ఉంటే నిర్భయంగా తెలపాల న్నారు.ప్రతి ఒక్కరూ రెవెన్యూ సదస్సును సద్విని యోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో డిటి శివ మోహన్, ఆర్ఐ షేక్షావల్లి, సర్వేయర్ సుబ్బన్న, వీఆర్వో నాగ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చవ్వా దుష్యంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

### అనాధ ఆశ్రమాలలో అన్నదానాలు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని కచేరి రోడ్డులో ఉన్న శ్రీ వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమంలో, లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలో ఉన్న లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో సి వి సుబ్బారెడ్డి మనవడు ప్రముఖ పారిశ్రామికవేత్త చవ్వా దుష్యంత్ రెడ్డి జన్మదిన వేడుకలను అంబక పల్లె గ్రామానికి చెందిన క్రిష్టిపాటి గంగిరెడ్డి ఆధర్వం లో ఘనంగా నిర్వహించారు.ముందుగా అనాధ ఆశ్రమంలలో వృద్ధులతో దుష్యంత్ రెడ్డి జన్మదిన కేకును కట్ చేయించి అందరికీ పంచిపెట్టారు. అనంతరం వృద్ధాశ్రమంలో అంధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా గంగిరెడ్డి మాట్లాడుతూ తమ గురువు దుష్యంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రతిఏటా సేవా కార్యక్ర మాలు చేపడుతూ వస్తున్నామని అందులో భాగంగా లింగాల, పులివెందులలో ఉన్న అనాధ ఆశ్రమాలలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. దుష్యంత్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేశవ తదితరులు పాల్గొన్నారు.

## సర్ సి.పి.బ్రౌన్ తెలుగు భాషోద్ధారకుడు

### - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



సర్ సి.పి.బ్రౌన్ ఆంగ్లేయుడు అయినప్పటికీ తెలుగు భాషోద్ధారకుడని రాజ్యసభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. వేంపల్లి లో గురువారం బ్రౌన్ 140 వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ అంగ్లేయుడయిన బ్రౌన్ దొర తెలుగు భాష నేర్చుకొని, తెలుగు నిఘంటువును రచించి, వేమన పద్యాలు సేకరించి తెలుగు భాషకు ఎనలేని సేవ చేసి తెలుగు సూరీడుగా ప్రకాశించాడని కొనియాడారు. బ్రౌన్ దొర లేకపోయి ఉంటే అమూల్యమైన వేమన పద్యాలు మనకు లభించి వుండేవి కావన్నారు. తెలుగు భాష అతి ప్రాచీనమైన భాష. ప్రపంచంలోనే ఎక్కువమంది మాట్లాడే భాషల్లో 7వ భాష అని, అతి మధురమయిన భాష అని కొనియాడరన్నారు. ఇది మన వారసత్వపు ఆస్తి, పరిరక్షించడం మన బాధ్యతన్నారు. బ్రౌన్ దొర వర్ధంతి సాక్షిగా తెలుగు భాషోద్ధరణకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని తులసి రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, చెన్నకేశవ, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, వేమ నాగరాజు, వినయ్, వెంకటేష్, మహబూబ్ బాషా, బద్రి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల అభివృద్ధి తోనే జిల్లా,రాష్ట్ర, దేశ అభివృద్ధి

### ఎంపీడీవో ముకుందారెడ్డి

ప్రజా భూమి ముద్దనూరు



పంచాయితీల అభివృద్ధితోనే రాష్ట్ర, దేశ, అభివృద్ధి జరుగుతుందని ఎంపీడీవో ముకుంద రెడ్డి పేర్కొన్నారు, స్థానిక మండల పరిషత్ సభా భవనములో స్థానికీకరణ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై సర్పంచులకు, సచివాలయ సిబ్బందికి రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో పన్నుల సేకరణ చేస్తూ, అలాగే గ్రామాల్లో ఉన్న సమస్యలు తీరుస్తూమౌలిక వసతులపై దృష్టి ఉంచి ప్రజలకు అందుబాటులో సర్పంచులు గ్రామ అధికారులు ఉండాలన్నారు. సమస్యలు లేని గ్రామాలు గ్రామపంచాయతీలు ఉన్నప్పుడే జిల్లా అభివృద్ధి చెందుతుందని తద్వారా రాష్ట్ర అభివృద్ధి, దేశ అభివృద్ధి జరుగుతుందని అన్నారు గ్రామ అభివృద్ధికి సర్పంచులు అధికారులు కృషిచేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి కె వీరభద్రుడు, పంచాయతీ కార్యదర్శి డీ ఎల్ నరసింహులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది మరియు సర్పంచులు పాల్గొన్నారు.

## బాలల భవితకు భద్రత భగవద్గీత

ప్రజాభూమి పోరుమామిళ్ల:



బాల్యం నుంచి బాల బాలికలకు భగవద్గీత నేర్పాలని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందని టీటీడీ కడప జిల్లా ధర్మ ప్రచార మండలి సభ్యులు తుపాకుల శ్రీనివాసులు మరియు ఉపాధ్యాయులు రవి కేశవ, పోకల సుబ్బారెడ్డిలు అన్నారు. గీతా జయంతి సందర్భంగా వేణుగోపాలస్వామి దేవస్థానంలో పెద్దలకు మరియు చిన్నారులకు భగవద్గీత పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నైతిక విలువలు లేక పతనమవుతున్న చిన్నారులకు భగవద్గీత భద్రత . దిక్సూచి కనుక బాల బాలికలకు భగవద్గీత నేర్పడం చాలా అవసరం అన్నారు ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, చెన్న కృష్ణయ్య, రాణి రత్నప్రభ, తిరుపతయ్య, సుష్మ, ఉమాదేవి, రామలక్ష్మి, బుజ్జమ్మ, విద్యార్థినీ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు.

## నేడు కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయండి

### ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



అన్నదాత కు అండగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జిల్లా కలెక్టర్ కార్యలయం వద్ద నిరసన కార్యక్రమానికి మద్దతుగా వైకాపా నాయకులు, రైతులు, రైతు కూలీలు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీ అవినాష్ రెడ్డి గురువారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు తక్షణమే పెట్టుబడి సాయం ఏడాదికి 25 వేల రూపాయలు ఇవ్వాలని, సూపర్ సిక్స్ హామీలు కూటమి ప్రభుత్వం అమలు చేయాలని, ధాన్యానికి కనీసం మద్దతు ధర ఇవ్వాలని, దళారీ వ్యవస్థను తొల గించాలని, రైతులపై అదనపు భారం మోపితే చర్యలను కూటమి ప్రభుత్వ మానుకోవాలని వైకాపా పార్టీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దే శం అన్నారు.

పులివెందుల పట్టణంలోని జగన్ క్యాంప్ కార్యాలయం నుండి శుక్రవారం 8 గంటలకు రైతు సోదరులు చిన్న సన్న కారు రైతులు , రైతు కూలీలతో పాటు పార్టీ నాయకులు భారీగా జన సందోహంతో బయలుదేరి క్యాంపు కార్యాలయం చేరుకుని అక్కడి నుండి కడప కలెక్టరేట్ వద్దకు వెళ్లడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా రైతులు, కలెక్టర్ కార్యా లయం వద్దకు తరలిరావాలని ఆయన పిలుపు నిచ్చారు.

## భూసమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ గ్రామసభలను సద్వినియోగం చేసుకోండి

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి

ప్రజా భూమి ఒంటిమిట్ట:





ఒంటిమిట్ట మండలం రాచగుడిపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులు కార్యక్రమంలో తెదేపా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. రాచగుడిపల్లి గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు నాయకులు సుంకేసుల చౌడయ్య శాలువాతో సత్కరించి పూలమాలవేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ హక్కు-భూరక్ష కార్యక్రమం పేరుతో గత వైసీపీ ప్రభుత్వంలో అనేక తప్పులు జరిగాయి అని. ఆ తప్పులను సరిచేసేందుకు రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగి ఇబ్బంది పడకుండా కూటమిప్రభుత్వం అధికారులను గ్రామాలకే పంపుతోంది అని. రెవెన్యూ సదస్సులను నిర్వహించి భూ సమస్యలను పరిష్కరిస్తోంది. రెవెన్యూ సదస్సులు పొలం ఉన్న ప్రతీ రైతుకూ ఎంతో ఉపయోగకరం అని. పిటిషనర్ల కుటుంబ ధృవీకరణ పత్రాలు, భూ స్వాధీన ధృవీకరణ పత్రాలు తమ వ్యవసాయ భూములకు సంబంధించి సరిహద్దు వివాదాల పరిష్కారాలను రెవెన్యూ సమావేశాల ద్వారా పొందవచ్చని. రాష్ట్రవ్యాప్తంగా డిసెంబరు 6 నుంచి జనవరి 8వ తేదీలోపు సదస్సులు నిర్వహించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని.ఇది మంచి అవకాశం. రైతులంతా సద్వినియోగం చేసుకోవాలి అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి అన్నారు. అనంతరం ఒంటిమిట్ట మండల ఎన్డీఏ నాయకులు కార్యకర్తలతో ఆప్యాయంగా పలకరించారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పి గంగిరెడ్డి టిడిపి సీనియర్ నాయకులు కడప మౌలాలి, సుంకేసుల చౌడయ్య, మండల యువ నాయకులు డి రఘురాం రెడ్డి, ఎం మదన్ మోహన్ రెడ్డి, పి విజయరామయ్య ,బిజెపి మండల అధ్యక్షులు బి శివ రాజు ,ఖాదర్ భాషా, రెహమతుల్లా ,నంద్యాల వెంకటేష్, మండెం నాగరాజు, ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## ఒంటిమిట్ట కోదండ రాముడి సన్నిధిలో ఎమ్మెల్యే ఆకేపాటి

ప్రజా భూమి ఒంటిమిట్ట:



వైఎస్సార్ సీపీ నాయకులు రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి గురువారం నాడు ఎంతో భక్తితో ఒంటిమిట్ట కోదండ రాముని దర్శించుకున్నారు ఈయన రాకతో టిటిడి అధికారులు వైఎస్ఆర్సిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు ముందుగా రాజంపేట నుండి కాలిబాటన తిరుమలకు పాదయాత్రగా వెళ్లి వెంకటేశ్వర స్వామి దర్శించుకుని అక్కడి నుండి పాదయాత్ర చేస్తూ గురువారం ఒంటిమిట్టకు చేరుకున్నారు ఈయన రాకతో వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అమ్జాద్ భాష, మేయర్ సురేష్ బాబు, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి పాల్గొని ఆయనకు అభినందించారు ఒంటిమిట్ట కోదండ రాముని దర్శించుకుని తలనీలాలు సమర్పించి ప్రతి ఏటా కోదండ రాముని దర్శించుకోవడం ఆనవాయితీ అని అన్నారు ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత పరిపాలనలో రాష్ట్ర ప్రజలు ఎంతగానో జగనన్న అందించే పథకాల ద్వారా లబ్ధి పొందినారని కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి, మేకపాటి నందకిషోర్ రెడ్డి, గంగపేరూరు సర్పంచ్ కొండ్ల ఓబుల్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, సయ్యద్ జాకీర్ హుస్సేన్, భాస్కర్ రెడ్డి, నిత్యానంద రెడ్డి, తుమ్మలపెంట శీను, శేషారెడ్డి, శివారెడ్డి, నారాయణరెడ్డి, చాలాబాదు సర్పంచ్ అబ్బులు, భారీ ఎత్తున వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## అక్రమాలకు అడ్డగా ఒంటిమిట్ట తాసిల్దార్ కార్యాలయం..

### టిడిపి సీనియర్ నాయకులు కల్లుగీత మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య

ప్రజా భూమి ఒంటిమిట్ట:



వైసిపి ప్రభుత్వం హయాంలో జగన్ రెడ్డి జమానాల్లో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములు డీకేటి భూములను అడ్డంగా భూ ఆక్రమణదారులకు కట్టబెట్టిన ఒంటిమిట్ట తాసిల్దార్ కార్యాలయం అధికారుల తీరు తెలుగుదేశం పార్టీ వచ్చిన కూడా మారలేదు అని టిడిపి సీనియర్ నాయకులు మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్లుండి జరగాల్సిన ఆయకట్టు చెరువుల ఎన్నికల కు సంబంధించి మండల రెవెన్యూ కార్యాలయం అక్రమాలకు తెరలేపింది ఇందులో భాగంగా లక్షరాది రూపాయలు చేతులు మారడంతో పట్టపగలు తామే నోటీస్ బోర్డ్ లో వేసిన జాబితాను తారుమారు చేస్తూ నేటికీ కూడా కొత్తగా వందల సంఖ్యలో ఓటర్లను చేర్పిస్తున్న ఘనత అధికారులకు దక్కింది. గంగ పేరూరు చెరువుకు సంబంధించిన ఎన్నికల జాబితాను ఇప్పటికే అధికారులు ప్రకటించి ఆ జాబితా ప్రతులను పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఇవ్వడం జరిగింది. ఇదే జాబితాను గంగ పేరు రూ పంచాయతీ కార్యాలయంలో కూడా ప్రదర్శించడం జరిగింది. కాగా ఈరోజు గంగ పేరు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుని కనుసన్నల్లో నడుస్తున్న అధికార యంత్రాంగం లక్షలాది రూపాయలు ముడుపులు ఒక బ్రోకర్ ద్వారా చేతులు మారడంతో తుది జాబితా ప్రకటించిన కూడా ఈ రోజు ఈరోజు కూడా అనగా 12 12..24.ఫ్రెష్ గా తిరిగి మరో వంద ఓట్లను కొత్తగా జాబితాలో ఎక్కించేందుకు గంగ పేరూరు గ్రామ రెవెన్యూ అధికారి నికిత మండల రెవెన్యూ అధికారి కి సమర్పించడం జరిగింది. ఈ అక్రమాలపై తాసిల్దార్ శ్రీమతి రమణమ్మను గట్టిగా ప్రశ్నించగా ఎన్నికల ముందు రోజు కూడా కొత్త ఓట్ల లెక్కిస్తారా అంటూ ప్రశ్నించగా పాత లిస్టు తోనే ఎన్నికలు జరుపుతాంలేండి కొత్త ఓట్లు ఎక్కించమంటూ నీళ్లు నమ్మడం జరిగింది. గంగ పేరు రూ చెరువు ఎన్నికకు చెంది నాలుగో టీసీ లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి ఏకపక్షంగా జరుగుతోందని భావిస్తుండగా రెవెన్యూ అధికారుల ఆదేశాలతో వీఆర్వో నిఖిత మరో నలభై ఓట్లను ఎక్కించేందుకు ప్రయత్నించి జాబితాను ఎమ్మార్వోకి సమర్పించడం జరిగింది. దీనిపై తాసిల్దారును గట్టిగా ప్రశ్నించడంతో లేదు లేదు ఓల్డ్ లిస్టు పెట్టు తనంటూ తాసిల్దార్ గారు సమాధానం దాటవేయడం గమనార్హం. ఇదే చెరువు ఎన్నిక సంబంధించి ఒకటి రెండు మూడు నాలుగు ఐదు ఆరు టీసీలలో పెద్ద ఎత్తున సోమశిల ప్రాజెక్టు కింద ముంపు నకు గురై న. భూములకు నష్టపరిహారం తీసుకున్న కూడా వారి జాబితాను ఓటు హక్కు లేకున్నా అర్జెంటుగా ఈరోజు వారు ఎల్లుండి జరిగే ఎన్నికల ఓటింగ్లో పాల్గొనే విధంగా జాబితాను రూపొందించడం గమనార్హం. నిష్పక్షపాతంగా అధికారుల అవినీతి అక్రమాలపై విచారించి బాధ్యులైన రెవిన్యూ అధికారులను సస్పెండ్ చేసి వెంటనే గంగ పేరు రూ చెరువు ఎన్నికను వాయిదా వేయవలసిందిగా గౌరవనీయులు మంత్రినిమ్మల రామానాయుడు గారికి అలాగే జిల్లా కలెక్టర్ కి రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి చర్య నిమిత్తం ఫిర్యాదు చేయడం జరిగింది. మండల రెవెన్యూ అధికారుల తీరు మారకపోతే పవర్ బ్రోకర్ల మాటల్లో పడి తమ తమ ఉద్యోగాలు కోల్పోవడం ఖాయమని ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ పక్షాన హెచ్చరిస్తున్నామని అన్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో మెరువైన వైద్య సేవలు అందించండి

### సీజన్ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించండి ఎంపీపీ అక్కి లక్ష్మీదేవి

ప్రజా భూమి ఒంటిమిట్ట:



గ్రామీణ ప్రాంతాలలో విష జ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నారని వైద్యులు గ్రామాలలో పర్యటించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని జ్వరాలపట్ల, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అప్రమత్తంగా ఉండేలా సలహాలు సూచనలు ఇవ్వాలని గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ అక్కి లక్ష్మీదేవి అన్నారు ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా జరిగే పలు అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులు వివరించడం జరిగింది ప్రధానంగా విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు నూతనంగా స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడంపై ప్రజలలో అసహనం వ్యక్తం అవుతుందని అధిక విద్యుత్ చార్జీలతో ఇప్పటికే సతమవుతామవుతున్న ప్రజలకు స్మార్ట్ విద్యుత్తు మీటర్లు పెను భారంగా మారే ప్రమాదం ఉందని సర్పంచులు అధికారం దృష్టికి తీసుకువెళ్లారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ బ్రహ్మయ్య, ఎంపీడీవో ఎం కె ఆర్ ప్రసాద్, నాయకులు సాలాబాదు బుజ్జి, మంటపంపల్లి ఎంపీటీసీ సుంకేసుల భాష, వైస్ ఎంపీపీ భోగాల గీతాదేవి, సర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి,ఒంటిమిట్ట సర్పంచ్ కత్తి సుజాత, స్వర్ణలత, కో ఆప్షన్ నెంబర్ మహమ్మద్ రఫీ, ఎంపీటీసీ లక్ష్మీదేవి, ఎంపీటీసీ నారాయణరెడ్డి,శివ నారాయణ, అబ్బులు,వివిధ శాఖల అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## పోరుమామిళ్ల ప్రభుత్వ వైద్యశాలకు ఆటో క్లేవ్ ను వితరణ చేసిన మదర్ థెరెసా ఫౌండేషన్

ప్రజాభూమి పోరుమామిళ్ల:



గత కొన్ని రోజుల క్రితం ప్రభుత్వ వైద్యశాలను విజిట్ చేసిన ప్రజా ప్రతినిధులు వైస్ ఎంపీపీ సీ బాషా జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్ రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డికి దంత వైద్యరాలు డాక్టర్ పి సబిత తమకు వైద్య చికిత్సకి అవసరమైనటువంటి ఆటో క్లేవ్ బాయిలర్ లేదని తెలియజేశారు. అనుకూలంగా స్పందించిన రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి తమ స్వచ్ఛంద సంస్థ మదర్ థెరిసా ఫౌండేషన్ నుండి ఆ పరికరాన్ని కొనుగోలు చేసి వితరణగా అందజేస్తామని మాట ఇచ్చారు ఆయన ఆదేశాల మేరకు గురువారం మదర్ థెరెసా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్ట్ చిత్తగిరి ప్రణీత్ రెడ్డి ఆటో క్లబ్ మిషన్ను కొనుగోలు చేసి పోరుమామిళ్ల ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదర్ థెరిసా ఫౌండేషన్ ఫౌండర్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ పరికరాన్ని సంస్థ కొనుగోలు చేసి ప్రభుత్వ వైద్యశాలకు అందజేయడం జరుగుతుందని దీనిని ఉపయోగించి ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందిని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకన్న నాగేంద్ర, డాక్టర్ రవి, డాక్టర్ గౌరీ ప్రియ, ఫిజియోథెరపిస్ట్ ఆనంద్ సంస్థ సభ్యులు కాజా సాగర్ మురళి భాష పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం
## -"రైతు పోరుబాట" గోడపత్రికలు ఆవిష్కరణ



ప్రజాభూమి,హిందూపురం టౌన్

రైతుల ఎదుర్కొంటున్న సమస్యల పట్ల రాష్ట్రంలోనూ కూడా మీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వైకాపా నియోజకవర్గ ఇన్చార్జి దీపికా వేణురెడ్డి పేర్కొన్నారు. రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆ తర్వాత రైతాంగాన్ని ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఇందుకు నిరసనగా శుక్రవారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో రైతు పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇందులో భాగంగా గురువారం ఇందుకు సంబంధించిన గోడపత్రికలను వైకాపా కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తమది రైతు ప్రభుత్వమని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న కూటమి మంత్రులు, అ దిశగా రైతాంగం కోసం ఒక్క మంచి పని కూడా చేయలేదన్నారు. దీంతో తమ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రైతు సంక్షేమమే ధ్యేయంగా తలపెట్టిన రైతు పోరుబాట కార్యక్రమానికి అధిక సంఖ్యలో రైతులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జులు, మండల,వార్డు సభ్యులు కన్వీనర్లు, నాయకులు జబీవుల్లా, శివ, షాజియా, చాంద్ భాషా, రాము, నక్కలపల్లి శ్రీరాంరెడ్డి, కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, లేపాక్షి నిసార్ అహ్మద్, మనోజ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికే సదస్సులు
## తహసిల్దార్ - నారాయణస్వామి



ప్రజాభూమి, ముదిగుబ్బ

ప్రజా సమస్యలు పరిష్కరిం చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వ హించడం జరుగుతోందని ముదిగుబ్బ తహసిల్దార్ నారా యణస్వామి పేర్కొన్నారు. గురువారం ముదిగుబ్బ మండల పరిధిలోని సానే వారి పల్లి లో రెవెన్యూ సదస్సు జరిగింది. భూముల కొలతలు పేదలు ఇల్లు నిర్మించుకునేందుకు స్థలాలు ఇవ్వాలని వినతులు అందినట్లు తెలిపారు. మరిన్ని సమస్యలు తహసిల్దారు, సర్వేయర్, రెవెన్యూ సిబ్బందితో అక్కడికక్కడే పరిష్కారమయ్యాయి. మొత్తంమీద గ్రామంలో ఐదు మాత్రమే దరఖాస్తులు నమోదైనట్లు తహసిల్దార్ చెప్పారు. ఇదేవిధంగా శుక్రవారం మండలంలోని నాగారెడ్డిపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఆగ్రామ, రెవెన్యూ పరిధిలోని ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని తహసిల్దార్ కోరారు.

# సునీల్ రాజ్ కు గద్దర్ జాతీయ సేవా పురస్కారం
## -అభినందించిన మున్సిపల్ ఉద్యోగులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపల్ కార్యాలయంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ గా పనిచేస్తున్న సునీల్ రాజ్ కు గద్దర్ జాతీయ సేవా పురస్కారం లభించింది. మమత స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో గద్దర్ జాతీయ సేవా పురస్కారాలకు తెలుగు ఉమ్మడి రాష్ట్రాలనుండి కవులు, సామాజిక సేవాకర్తలను ఎంపిక చేసి ఈ వేదికలో సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ వెన్నెల (స్వర్గీయ గద్దర్ కుమార్తె ) తెలంగాణ సాంస్కృతిక కల్చరల్ అకాడమీ డైరెక్టర్, గిడ్డి సత్యనారాయణ, పి. గన్నవరం శాసన సభ్యులు, కె. చక్రవర్తి, మమతా స్వచ్ఛంద సేవ సమితి వ్యవస్థాపకులు కోరుకొండ జాన్ పాల్గొన్నారు. ఈ ఉత్సవంలో వెన్నెల మాట్లాడుతూ, లిగద్దర్ తన పాటలు, నాట్యంతో తెలుగు ఉమ్మడి రాష్ట్రాలలో పేదరికం నిర్మూలన కోసం ఏ విధంగా ప్రజలను చైతన్యపరిచారో వివరించారు. ఏసిపి సునీల్ రాజు గతంలో చేసిన సామాజిక సేవా కార్యక్రమాలకు, సాహితీ కార్యక్రమాలకు ప్రముఖులచే తీసుకున్న 17 అవార్డులు, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు సంబంధించి ఈ జాతీయ అవార్డుకు హిందూపురం పురపాలక సంఘంలో పనిచేస్తున్న సునీల్ రాజును ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు సునీల్ రాజ్ ను శాలువా కప్పి జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు. కాగా వృత్తి, ప్రవృతికి సమన్యాయం చేస్తూ, ఈ అవార్డు తెచ్చుకోవడం ఎంతో గర్వకారణమని స్థానిక మున్సిపల్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ సునీల్ రాజ్కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆచార్య శివ కుమారస్వామి లేపాక్షి ఆలయ సందర్శన.



ప్రజా భూమి, లేపాక్షి

ప్రపంచ పర్యాటక చిత్రపటంలో ప్రసిద్ధిగాంచిన లేపాక్షి వీరభద్రాలయాన్ని ఆది శంకరాచార్య గురుపరంపర నుండి వచ్చిన ఆచార్య శివ కుమార స్వామీజీ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆలయ చరిత్రను వివరించారు. ఆలయంలోని శాసనాలు, చవితి వినాయకుడు, ఏడు పడగల నాగేంద్రుడు, అసంపూర్తి కళ్యాణమండపం, లతామంటపంలోని లేపాక్షి డిజైన్లు, నాట్యమంటపంలోని శిల్పాలు, వర్ణ చిత్రాల చరిత్రను వివరించారు అదేవిధంగా వ్రే లాడే స్తంభం ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. అనంతరం దుర్గాదేవి, వీరభద్ర స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం మర్యాదల తో స్వామీజీని ఆలయ ప్రధానార్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమారులు సత్కరించారు. అనంతరం లేపాక్షి నందిని చూచి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆచార్య శివకుమార్ స్వామీజీ మాట్లాడుతూ, ప్రస్తుత సమయంలో యువతకు సనాతన ధర్మాన్ని గురించి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం తాను భగవద్గీత, లలితా సహస్రనామాలు, భారతం, ఇతిహాసాలు ,వేద పారాయణం చేస్తూ వేలాదిమందికి నేర్పించడం జరుగు తోందని పేర్కొన్నారు. తాను భారతదేశంలోనే కాక ఇతర దేశాల్లో కూడా సనాతన ధర్మ ప్రచారం చేస్తున్నానన్నారు. ప్రస్తుతం ఆన్లైన్ తరగతులు కూడా ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు స్వామీజీ వెంట మానవ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్ శంకరప్ప, పారిశ్రామికవేత్త శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# సమస్యల్లో సర్కారు దావఖానా: విధుల్లో ఒకే ఒక్క డాక్టరు :మిగిలిపోతున్న మందులు

## డెలివరీలలో నాడు జిల్లాఫస్ట్ నేడు నిల్

ప్రజాభూమి, ముదిగుబ్బ

ముదిగుబ్బ ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. గత ఆరు దశాబ్దాలుగా ప్రభుత్వ ఆసుపత్రి ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదు. 1962 సంవత్సరంలో అప్పటి ముదిగుబ్బ మండల జనాభా 20వేలు దాకా ఉండేది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నెలకొల్పారు. సుమారు 62 సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఆసుపత్రి నేటికీ ఎలాంటి అభివృద్ధికి నోచుకోకపోవడం అక్షర సత్యం. గతంలో ఉన్న పాత భవనం కూడా కూల్చివేశారు ఆ స్థలంలో ఇప్పటిదాకా ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదు. గత ఐదేళ్ల కిందట అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అదనపు గదులను నిర్మించారు కానీ అది నేటికీ నిర్మాణపు పనులు పూర్తికాలేదు. నిధులు లేని కారణంగా నిర్మాణ పనులు ఎక్కడికి ఆగిపోయాయి. దీంతో ఇది కాస్త నిరుపయోగంగా మారింది. వైసీపీ అధికారంలోకి వచ్చాక దాని గురించి పట్టించుకున్న పాపాన పోలేదు.

**ఒకే ఒక్క డాక్టరు:** ఇక ఆసుపత్రిలో పనిచేసే ఉద్యోగుల విషయంలో పరిశీలిస్తే కిందిస్థాయి సిబ్బంది నుండి డాక్టర్ల దాకా విధులకు సక్రమంగా హాజరు కావడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఎక్కడ రెగ్యులర్గా పనిచేస్తున్న డాక్టర్ రాజేంద్ర దీర్ఘకాలిక సెలవు పై వెళ్లడంతో ఆయన స్థానంలో మరో డాక్టర్ శ్వేతను నియమించారు. ఈమెతో పాటు మరో లేడీ డాక్టర్ను నియమించడంతో 104 సంచార వైద్యశాల డ్యూటీకి ఒక డాక్టర్ పనిచేయాల్సి వస్తోంది. మిగిలిన మరో డాక్టర్ ఓపీలో ఉండాల్సి వస్తోంది.



**కాలం చెల్లిన మందులు చెత్తపాలు:**

పీ హెచ్ సీ లో చాలా వరకు మందులు మిగిలిపోతున్నాయనే ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. దగ్గు, జ్వరం, వాంతులు, విరోచనాలు, కడుపు నొప్పి, ఇతర యాంటి బేటిక్ మందులు రోగులకు సకాలంలో ఇవ్వకపోవడంతోనే సంచుల్లో మిగలబెట్టి చెత్త దిబ్బల పాలు చేస్తున్నారని, అలాగే ప్రత్యేక వాహనంలో వేసి పంపిస్తున్నారని పలువురు రోగులు ఆరోపిస్తున్నారు.

**ఓపిలో 100 మంది రోగులు:**

ముదిగుబ్బ ఆసుపత్రికి వివిధ గ్రామాల నుండి ఓపి (అవుట్ పేషెంట్స్ ) వచ్చే వారి సంఖ్య 100 మంది దాకా ఉన్నారు. వీరికి వైద్య చికిత్సలను అందించడానికి కేవలం ఇక్కడ ఒకే ఒక డాక్టర్ పనిచేస్తున్నారు. సిబ్బంది విషయానికొస్తే ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో ఎవరికీ అంతు పట్టని పరిస్థితి ఏర్పడింది. సమయపాలన పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు కూడా లేకపోలేదు. కొందరు మాత్రమే స్థానికంగా ఉంటూ విధులకు హాజరుతున్నారే కానీ చాలామంది ఇతర ప్రాంతాల నుండి వచ్చి వెళ్తున్నారు.

**డెలివరీలు నిల్:**

అత్యవసర వేళల్లో ప్రసవం కోసం ఇక్కడికి వచ్చే గర్భవతులను మరో ప్రాంతాలకు 108 వాహనాల్లో తరలిస్తున్నారన్న అపవాదులు మూటకట్టుకుంటున్నారు. కనీసం నెలకు ఒకటి, రెండు డెలివరీ కేసులు కూడా జరగడం లేదన్న భావనలు బాధితుల్లో వ్యక్తమవుతోంది. ఒకవేళ గ్రామాల్లో అత్యవసార వేళల్లో పురిటి నొప్పులతో మార్గ మధ్యంలోనే ప్రసవిస్తున్న సందర్భాలు కోకొల్లలు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెలోకి వెళతాం-సిఐటియు నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




మున్సిపల్ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హిందూపురం మున్సిపల్ కార్యాలయం వద్ద గురువారం ఏర్పాటు ధర్నా చేసి కమిషనర్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ నాయకులు వి.ఆర్. రాము పాల్గొని మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు 45 వేల మంది ఈ పని నమ్ముకొని 25 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని, ఎన్నో ప్రభుత్వాలు మారినా కార్మిక సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదన్నారు. గత ప్రభుత్వం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తామని. మాట చెప్పి చేయలేకపోయిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచినా, ఈ ప్రభుత్వం కూడా కార్మికులకు ప్రతినెలా జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకుందన్నారు. మున్సిపాలిటీ విస్తీర్ణం, వ్యర్థాలు పెరుగుతున్నప్పటికీ కార్మికుల సంఖ్య పెంచడం లేదన్నారు. ఉన్న కార్మికులకు కూడా సక్రమంగా పనిముట్లు ఇవ్వలేని దుస్థితిలో హిందూపురం మున్సిపాలిటీ ఉందన్నారు. కార్మికులకు భద్రత లేక రకరకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే అదనపు కార్మికులు 85 మందికి మూడు నెలల నుండి జీతాలు ఇవ్వడం లేదన్నారు. విశ్రాంత కార్మికులు మృతి చెంది ఏళు గడిచినా నయా పైసా కూడా ఇవ్వలేదని, కుటుంబంలో వారి ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. విజయవాడలో వరదల వచ్చినప్పుడు ఇక్కడ నుండి అక్కడ వెళ్లి పని చేసిన సందర్భంగా కార్మికులకు రెండు జతలు బట్టలు కూలి రూ.1500 ఇవ్వాలని సర్కులర్ వచ్చినప్పటికీ హిందూపురం మున్సిపాలిటీ లో అమలు కాలేదన్నారు. గత డిసెంబర్ లో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలపై సమ్మె చేయడం జరిగిందని , ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం కార్మికుల ఎదుర్కొంటున్న అన్ని సమస్యలపై స్పందించి పరిష్కరించాలని లేనిపక్షంలో డిసెంబర్ 20వ తేదీ పైన మళ్లీ సమ్మెలోకి. వెళ్తామని రాష్ట్ర కమిటీ పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ యూనియన్ కార్యదర్శి జగదీష్, అధ్యక్షులు మల్లికార్జున, కోశాధికారి ఆనంద్, ఉపాధ్యక్షులు రామచంద్ర, బాబయ్య, చంద్ర, కమిటీ సభ్యులు రామంజప్ప, రమేష్, కవితమ్మ, సుబ్బలమ్మ, మహేశ్వరమ్మ పాల్గొన్నారు.



# ఇస్తేమా స్థల పరిశీలన -ఎమ్మెల్యే సూచనల మేరకు సౌకర్యాలు కల్పిస్తాం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణం లోని పరిగి రోడ్డు సమీపంలో జనవరి 6, 7వ తేదీల్లో జరగనున్న ఇస్తేమా స్థలాన్ని గురువారం మత పెద్దలతో కలిసి స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర పరిశీలించారు. ముస్లింలు పవిత్రంగా నిర్వహించే ఇస్తేమాకు ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు తగిన విధంగా చర్యలు తీసుకుంటామని సురేంద్ర మత పెద్దలతో పేర్కొన్నారు. అనంతరం ఇస్తేమా జరిగే స్థలంలో చేపట్టాల్సిన చర్యలపై మత పెద్దలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, మాజీ మున్సిపల్ చైర్మన్ జేవీ అనిల్ కుమార్, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల స్వైర విహారం....!!-భయాందోళనలో చిన్నారులు

## -అంతంత మాత్రంగానే నివారణ చర్యలు

ప్రజాభూమి, హిందూపురంటౌన్

హిందూపురం పట్టణంలో వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు బయటకు రావాలంటే తీవ్ర భయ భ్రాంతులకు గురవుతున్నారు. చిన్నారులపై వరుసగా జరుగుతున్న కుక్కల దాడులే దీనికి కారణం. కుక్కలను నియంత్రించాల్సిన పురపాలక సంస్థ పాలకవర్గం, అధికార యంత్రాంగం చోద్యం చూస్తోందే తప్ప పూర్తిస్థాయిలో నివారణ చర్యలు తీసుకోలేదన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. దీంతో మహిళలు, చిన్నారులు బయటకు రావాలంటే హడలిపోతున్నారు. రాత్రిళ్లు కుక్కలు చేసే అరపులకు ప్రజలకు నిద్ర పట్టక విసిగెత్తిపోతున్నారు. హిందూపురం పట్టణంలో వీధి కుక్కల దాడులు చూస్తుంటే భయాందోళనలను కలిగిస్తున్నాయి. జిల్లా ప్రభుత్వ అసుపత్రి లెక్కల మేరకు ఈ సంవత్సరం జూన్ నుంచి పరిశీలన చేస్తే జూన్ లో 601, జూలైలో 617, ఆగష్టులో 664, సెప్టంబర్ లో 637, అక్టోబర్ లో 771, నవంబర్ లో చూస్తే దాదాపు 830 మంది చిన్నారులు, పెద్దలు కుక్కల కాటుకు గురైనారు. ఇందులో చిన్నారులే ఎక్కువగా ఉన్నారు.

### ప్రాణాలు పోయే ప్రమాదం

కుక్కల బెడద నుంచి కాపాడాలని స్థానికులు నెత్తినోరు కొట్టుకుంటున్నా సమస్య పరిష్కారం కావడం లేదు. నెలకు సరాసరి 600 మందిపై కుక్కలు దాడి చేస్తున్నప్పటికి చర్యలు మాత్రం కనిపించడం లేదు. గతంలో పురపాలక సంఘంలో కుక్కులను పడుతున్నట్లు హడవుడి చేశారు. పట్టుకున్న కుక్కలను మళ్లీ వదిలిపెట్టారు. దీంతో సమస్య మొదటికొచ్చింది. దీంతో



పట్టణంలో ఉన్న చిన్నారులు కుక్కల బారిన పడాల్సి వచ్చింది. పిల్లల వెంటపడుతున్న వీధి కుక్కలు వారిని తీవ్రంగా గాయపరుస్తున్నాయి. ఇలాంటి ఘటనల్లో సమయానికి పెద్దవారు వచ్చి వాటిని తోలటంతో పెనుప్రమాదం తప్పుతున్నాయి. లేకపోతే ఐదారు కుక్కలు ఒకేసారి దాడికి పాల్పడితే ప్రాణాలు పోయే ప్రమాదం కూడా ఉంది. ఈ ఘటనలపై బాధితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుక్కల బెడద నుంచి తమని కాపాడాలని కోరుతున్నారు. పెద్ద ప్రమాదాలు జరగక ముందే మున్సిపల్ అధికారులు తీసుకొని కుక్కల నివారణపై దృష్టి సారించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# ఏపీ మోడల్ స్కూల్ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్

ప్రజాభూమి పోరుమామిళ్ల:

2012 వసంవత్సంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఇంగ్లీష్ విద్యను సులభతరం చేయాలనే ప్రధాన ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 164 మోడల్ స్కూల్ లు ఏర్పాటు చేయడం జరిగింది. కానీ ఈ 12సంవత్సరాల కాలంలో ఆదర్శ పాఠశాలలోని ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కారం నోచుకోలేదు.రాష్ట్ర వ్యాప్తంగా 18 మంది వివిధ క్యాడరలలో పనిచేసిన మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు చనిపోతే సరైన సర్వీస్ రూల్స్ లేకపోవడం వల్ల కారుణ్య నియామకాలు లేక ఆకుటుంబాలు తీవ్ర ఆర్థిక మనోవేదన గురైనారు.కావున ప్రభుత్వం వెంటనే స్పందించి కారుణ్య నియామకాలు చేపట్టాలని ఎస్ టి యు రాష్ట్ర సిపిఎస్ కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం డిమాండ్ చేశారు.అదే విధంగా పదవీ విరమణ వయస్సు 60 సంవత్సరాల నుండి 62 సంవత్సరాలకు పెంచాలని,మరి ముఖ్యంగా 164 మోడల్ స్కూల్స్ లో తెలుగు జీఎస్టీ లకు పిజిటి లుగా అప్ గ్రేడేషన్ ప్రక్రియ వెంటనే చేపట్టాలని , విద్యార్థుల సిలబస్ పూర్తి చేయటానికి కావలసిన ఉపాధ్యాయుల కొరత లేకుండా చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు వాకా చంద్రశేఖర్, బి.బాలరాజు, రీజియన్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి, మండల అధ్యక్షా, ప్రధాన, ఆర్థిక




కార్యదర్శులు యం.రవీంద్రబాబు, వి.వి.నారాయణ,టి.ప్రదీప్, మోడల్ స్కూల్ ప్రతినిధి జి.రమణయ్య, జిల్లా కార్యదర్శిబి. వెంకట్రామయ్య ,జి.రమణారెడ్డి,కె.వి.సుబ్బారెడ్డి, యం.రాజగోపాల్,కె.ఓబులేష్, తదితర మండలబాధ్యులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 11-12-124, Nawabpetcolony,3rd Division,Eluru - 534001.Andhra Pradesh and Published from D.NO. 11-12-124, Nawabpet colony, 3rd Division,Eluru - 534001, ANDHRA PRADESH. Editor :A.RAMAMOHANREDDY, Phone No. Cell : 9502116677